యేసుక్రీస్తు అందరికీ ప్రభువు ★

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER

POST BOX NO. : 2, OLD DAIRY FARM POST, ADARSHANAGAR,
VISAKHAPATNAM - 530 040. ANDHRA PRADESH, INDIA.
Call : 9346960601, 9490266640.
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in


సంపుటి : 9 సంచిక : 8 & 9
ఎడిటర్ : వై.కనకరాజు
2015 ఫిబ్రవరి1-28 పేజీలు : 8 ₹ : 5

RNI APTEL / 2006 / 17980
Postal Regd.No. Vsp- 142 / 2015-2017


PUBLISHED FROM
VISAKHAPATNAM

రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు ★


జీవుడికి ప్రధాన శత్రువు కోరిక
**-డా. కందాడై రామానుజాచార్యులు,** హైందవ పండితులు.


సత్ క్రైస్తవునికి పేదరికముండదు. ఏమున్నా, లేకున్నా ప్రపంచంలో పరమానందంగా బ్రతికేవారు క్రైస్తవులే!
**-అపొ.రంజిత్ ఓఫీర్,** హైద్రాబాద్


రోగిని ప్రేమించలేని డాక్టరు కూడా రోగితో సమానం.
**- చిరంజీవి** 'శంకర్‌దాదా ఎం.బి.బి.ఎస్. చిత్రంలో.




మహోన్నతుడైన దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు, ఎవరిని స్థాపింప గోరునో వారిని స్థాపించునని... ★

**లో**కంలో ప్రజాప్రయోజనాలకై పాటుపడి సాధించిన వారినెందరినో ఉన్నతులుగా గుర్తిస్తాం. వారి జీవితాలను పాఠ్యాంశాలుగా బోధింపజేస్తున్నారు. ఇదే కోవలో ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి ఆలోచించినా, తెలుసుకున్నా, ఆయన మనకు 'మహోన్నతుని'గా అగుపిస్తారు. నేటి వరకు ప్రపంచంలో ఉన్నతమైన వారిగా గుర్తించబడిన అనేకులలో ప్రభువైన యేసుక్రీస్తుదొక ప్రత్యేకశైలి. ఆయన లోకాన జన్మించుట మొదలుకొని సమాధి చేయబడి మూడవ దినాన తాను చెప్పినట్లుగా లేచి అనేకులకు అగుపడి పరలోకానికి ఆరోహణమైన వరకు అన్ని ఆశ్చర్యకరంగా కనబడతాయి. వాటిని గూర్చి ఎందరో చరిత్రకారులు, పరిశోధకులు, విమర్శకులు తమకు తోచినవిధంగా వ్రాసారు.. వ్రాస్తూనే ఉన్నారు. యేసు క్రీస్తుకు ముందు, తరువాత చరిత్రకారులు వ్రాసిన రాతలు బేరీజు వేసుకుంటూ సరిచూసి పరిశోధిస్తున్నవారు నేడు అధికంగానే కనబడుతున్నారు. ఎవరేం వ్రాసినా వాటన్నిటిని అధిగమించు రీతిలో బైబిలు ఉండి స్పష్టంగా తన ఆధిక్యతను నిరూపించుకుంటుందని బైబిలు పండితులు ఎందరో సాక్ష్యమిస్తున్నారు.

2లో




**విజయనగరం, ఫిబ్రవరి 7 :** ఈ ప్రోగ్రాంలో అమెరికా వారితో కలసి కొరియోగ్రఫీలో పాల్గొనేట్లు 'సిమ్స్ మెమోరియల్ ప్లాటినమ్ .బాప్టిస్ట్ చర్చ్' వారు వందమంది సండేస్కూల్ పిల్లలను సెలక్ట్ చేసారు. సిమ్స్ సంఘ సెక్రటరీ 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్‌గారు మరియు సంఘ పెద్దల ఆధ్వర్యంలో కార్యక్రమ ఆతిధ్య పర్యవేక్షణలు చూస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ NORTH EAST WEST SOUTH తెలంగాణ

## బద్రికి నివాళి!



**చి**న్న వయసులోనే జర్నలిజంలో నూతన పోకడలకు పోయారు బద్రి. టివి9 ద్వారా అందరికీ సుపరిచితులు. ప్రజా జీవన విధానంలోకి చొచ్చుకెళ్లి వారి సాధక బాధకాల్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చిన సామాజిక జర్నలిస్ట్ బద్రి. అలాగే మూఢనమ్మకాల్ని చీల్చిచెండాడేట్లు అందున్న 'ట్రిక్కుల్ని' ప్రజలకు చూపుతూ చైతన్యపరచేవారు బద్రి. ఆయన మరణాంతరం తెల్సిన విషయం అనాధ పిల్లలను ఆదుకొంటూ వారి చదువులకు సహకరిస్తున్నారని. ఇన్ని మంచి పనులు చేసే బద్రి చిన్న వయసులోనే చనిపోవుట బాధాకరం. ఆయన విషయంలో యాజమాన్యం చూపిన స్పందన, లైవ్ కవరేజ్ చేసిన విధానం మరువజాలనిది. టివి9 మరియు సాటి జర్నలిస్టులు బద్రి యెడల కలిగున్న ప్రేమాభిమానాలు కొలవతరంకానివి. ఆయన కుటుంబీకుల ఆదరణ కోసం 'క్రైస్తవనాడు' కుటుంబం ప్రార్థిస్తుంటుంది.


**– 'క్రైస్తవనాడు' కుటుంబం, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.**

## గరికపాటి చురకలు



**ఓ** టివి ఛానల్లో డా.గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మికం అంటూ చేస్తున్న కార్యక్రమాలపై మాట్లాడుతూ.. ఇలా స్పందించారు. చురకలూ అంటించారు. ఆధ్యాత్మికం 'సామూహికంగా' చేసే అర్చనలు తదితర కార్యక్రమం కాదన్నారు. మనకు ప్రతివాడు 'బ్రహ్మశ్రీ'లే! ఇది చాలా చౌకయిపోయింది. అందరూ 'బ్రహ్మశ్రీ'లు కారు. జ్యోతిష్యం, అంకెలు, అక్షరాల మార్పులు చెప్పుకునే వారికి 'బ్రహ్మశ్రీ'లని పేరుకి ముందర తగిలించేస్తున్నారు. వారికి అందుకు అర్హత ఉండదు. వేద పండితులైన బ్రాహ్మలే అందుకు అర్హులు. నాకూ 'బ్రహ్మశ్రీ' తగిలిస్తానంటే వద్దన్నా. అందుకు అర్హత ఉందోలేదో నాకు తెలుసు. మన గొప్ప కొసం ఏదీ చేయరాదన్నట్లు వివరించారు గరికపాటి. ఆయన ఇంకా ఇలా అన్నారు. సామూహిక వ్రతాలకు జనాలు వస్తున్నారు. దేశ సౌభాగ్యం కోసం కూడుదాం రండి అంటే రావడం కష్టమైపోతుందనీ తమ బాధను వ్యక్తీకరించారు గరికపాటి. అది మంచిది కాదనీ హితవు పలికారు. హితోక్తులు వినుట శ్రేయస్కరం.

## ఇది లజ్జాకరం : గుళ్లపల్లి మోజెస్ చౌదరి



**నే**డెందరో బోధకులు చదివింది గోరెడు. వారి పేర్ల ముందు, వెనుక తగిలించుకునేవి బిరుదులు డిగ్రీలు మాత్రం బారెడు. నేడట్టి ఆర్భాటాల్ని బోధకులు కన్పరుచుట లజ్జాకరం అని ఈ మధ్యే ఓ టివి ఛానల్లో మాట్లాడుతూ గుళ్లపల్లి మోజెస్ చౌదరి అన్నారు.

## టివి స్క్రీన్ తాకితే రోగాలు పోతాయి... ఇదో తంత్రం!

■ టివి స్క్రీన్ తాకితే రోగాలు పోతాయి.. ఆశీర్వదించబడతారన్నది బుద్ధి జ్ఞానం లేనోళ్ల బోధ! విశ్వాసులూ.. మోసపోకండి!! మనం మోసపోకుండా ఉండాలంటే శరణ్యం దేవుని వాక్యమే. దాన్ని నేర్చుకోవాల్సిందే.. ఆచరణలో చూపాల్సిందే!!!

■ దేవుని వాక్యమే మనకు అన్నీ నేర్పుతుంది. తద్వారా ఏది ఎలా పొందగలమో అలా పొందగలం. దేవుడు మనకేం చేయాలన్నా.. వాక్య ప్రకారమే చేస్తారు. అందుకు భిన్నంగా ఆయనేమీ చేయరని బైబిలే సాక్ష్యమిస్తుంది. బైబిల్లోగల దైవోద్దేశాలను 'నేర్చుకోండి'. వాటిని ఆచరించుటకు ప్రయత్నం చేయండి. అట్టివారందరికీ దేవుడే సహాయకులై నడిపిస్తారు. ఆయనే మనల్ని నడుపుతుంటే మనకి లోటేంటి? మనల్ని ఎవరేం చేయగలరు? మనమే మరనేకులకు ఆశీర్వాదంగా ఉండగలం.. ఉంటున్నాం! అట్టి దేవున్నే మనం కలిగున్నాం. అందుకు 'దేవునికి స్తోత్రము'

బుద్ధిహీనులైన బోధకులు విశ్వాసుల్ని ఎటువైపు నడుపుతున్నారో చదవండి.. లేఖనాలను బట్టి పరీక్షించండి. కొందరినైనా ఆ యా బంధకాలనుంచి విడుదల చేస్తూ దేవుని (వాక్యం) వైపు నడపాలని కోరుతున్నాం.

విశ్వాసుల్ని యేసువైపు నడపకుండా టివి స్క్రీన్‌వైపు, కొబ్బరి నూనెవైపు, రుమాళ్లవైపు, ప్రార్థన చాపలంటూ వాటివైపు నడుపుట కడుశోచనీయం. దౌర్భాగ్యం కూడాను. 'వాక్యం' ఎంత ఘనమైనదో, దాని ద్వారా ఏమేం జరుగుతాయో దేవుడు స్పష్టంగా బైబిల్లో రాయించారు. అది చదివి గ్రహించి దేవుని వైపు మరలాల్సిన విశ్వాసుల్ని ఇలా వస్తువుల వైపు మరల్చుట సాతాను తంత్రం. ఆ తంత్రంలో ప్రముఖులన్న వారూ పడి'పోవుట' బాధాకరం. అలాంటి తంత్రగాళ్ల దగ్గరకే జనులు తండోపతండాలుగా చేరుట లోకంలో అనేకచోట్ల చూస్తున్నాం. క్రైస్తవం అందుకు భిన్నంకాదన్న సంగతి విశ్వాసుల్ని వస్తువుల వైపు నడుపుతున్న తంత్రగాళ్ల వల్ల నిరూపితం కావడం ఘోరం. అది వాక్యంలో తంత్రగాళ్ల జ్ఞానశూన్యతను, బుద్ధిహీనతను బయల్పరుస్తుందని వాక్యంలో పట్టున్నవారు బాధపడుతున్నారు. వాక్యమునకు అనగా దేవునికి మహిమ ఇవ్వక, దాన్ని తమకు, తమచే నడపబడే సంస్థలకు, తాముంటున్న స్థలాలకు ఆపాదించుకునే అనేకులు తుదకు నాశనమైపోయారన్న దానికి గత చరిత్రే సాక్ష్యం. వీరికి అట్టి గతి పట్టకముందే దేవునికి చెందాల్సిన మహిమను దేవునికే ఆపాదించుట వారికి శ్రేయస్కరం. క్రైస్తవులందరు సంగతులను దేవుని మాటలతో సరిచూసుకోవాలి. దేవుని మాటలే మనకు ప్రామాణికం. అవి బైబిల్లో సంపూర్ణం. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**– ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.**

**లోకోక్తి**
శత్రువులను ఎదుర్కోగలగడమే కాదు మిత్రులకు అండగా నిలవడము ధైర్యమే.






## మరోసారి...కేజ్రీవాల్



**ఢి**ల్లీ దేశ రాజధాని.. ఓ ప్రత్యేక రాష్ట్రం.. దేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలున్న ప్రాంతం. ఇలా ఎన్నో రకాలుగా దేశాన్ని ప్రభావితం చేసే శక్తి ఢిల్లీకుంది. గత ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి మెజార్టీ లేకున్నా కాంగ్రెస్ తోడైంది. కేవలం 49 రోజులే ఆ పరిపాలన జరిగింది. ముఖ్యమంత్రిగా కేజ్రీవాల్ రాజీనామా చేసారు. తర్వాత దేశంలో అనూహ్యంగా బిజెపి మోడి హవాతో గెలిచింది. ఆ తర్వాత జరిగిన రాష్ట్రాల ఎన్నికల్లోను ఆ హవా కొనసాగింది. ఆ అతి విశ్వాసమే ఢిల్లీలో ఎన్నికలు మళ్లీ జరిగేందుకు కారణమంటుంటారు విశ్లేషకులు. కాని, ఈ సారి ఫలితాల్ని మాత్రం దేశంలో ఎవరూ ఊహించలేకపోయారు. అవి కేజ్రీవాల్‌ను అందలమెక్కించాయి. ఫలితాలు బిజెపితో సహా అందర్నీ ఆలోచనలో పడేసాయి. సెల్ఫ్ డిఫెన్స్ ఏ పార్టీకి ఆ పార్టీవారే చేసుకుంటూ స్టేట్‌మెంట్లిస్తున్నారు. బిజెపి హవాకి చెక్ పెట్టారని ఆప్ పార్టీని మిగతా రాష్ట్రాధినేతలు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. కేజ్రీవాల్ ప్రభుత్వానికి సంపూర్ణ సహకారమందిస్తామంటూ భరోసానిచ్చింది బిజెపి. అది మోడీ పాలనా విధానాన్ని చాటిందంటున్నాయి బిజెపి శ్రేణులు. అందరు కలసి అభివృద్ధి వైపు దేశాన్ని పయనింపజేయాలన్నది క్రైస్తవుల ప్రార్థన.

# మహోన్నతుడు

(మొదటి పేజీ తరువాయి) బైబిలును బట్టి ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి సంపూర్ణంగా తెలుసుకుంటున్న వారు ఆయనకు సాక్షులుగా ఉంటూ క్రైస్తవులుగా పిలువబడుతున్నారు. వారందరికి ఆయన "మహోన్నతుడు"గానే అగుపడతారు. బైబిలునందున్న ప్రభువు మాటలు, చేతలు విన్నవారికి చదువువారికి ఆశ్చర్యంగానే కనబడతాయనుటలో ఎటువంటి సందేహము లేదు. ఎందుకంటే అంతకుమునుపు గాని తరువాత గానీ అటువంటి ఉన్నతమైన మాటలు, చేతలు గలవారిగా చరిత్రలో మరెవ్వరూ గుర్తించబడలేదని సులువుగా తెలుస్తుంది. కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తును ఉన్నతునిగా భావించుట కంటే 'మహోన్నతుని'గానే భావించుటకు క్రైస్తవులు ఇష్టపడతారు. ఎందరో లోకాన ఉన్నతులవచ్చు గానీ మహోన్నతుడు ఒక్కరే! ఈ విషయంలో ప్రభువైన యేసుక్రీస్తు ఎందరో శకనిర్దేశకులను త్రోసిరాజని తన పేరున క్రీస్తుశకం ఏర్పరచుకున్న విధానం ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగనిది ఎవరికి?!

ప్రపంచ ప్రజలందరు ఏకగ్రీవంగా క్రీస్తుశకం ఆమోదించుటలోనే ఆయన 'మహోన్నతత్వం' కనబడుతుంది.

అన్ని నామాల కంటే పై నామం మనందరి తండ్రియైన దేవుడాయనకు అనుగ్రహించాడన్న బైబిల్లో వ్రాయబడిన లేఖనం ఇవ్విధంగా నెరవేరిందని క్రైస్తవులు తలుస్తూ, దాన్ని ప్రవచన నెరవేర్పుగా భావిస్తారు.

ప్రపంచ చరిత్రను అవలోకిస్తే ఎన్నో శకాలు కనబడతాయి.. అవన్నీ మాయమైపోయాయి. నేడున్న 'క్రీస్తుశకం' అంతము లేనిదై కొనసాగవలసిందే గానీ దాన్ని మార్చుట అసాధ్యం. యేసుక్రీస్తు చరిత్ర పురుషుడుకారని వాదించే వితండవాదులకు ఇదే సరైన సమాధానం ఇస్తుంది. చరిత్ర పురుషుడు కానప్పుడు అయనను శకపురుషుడిగా గౌరవించి ప్రపంచం తప్పుచేసిందా? లోకం అంత వెర్రిదేం కాదు. ఎందర్నో పరిశీలించి ఉండొచ్చు. అందరినీ అధిగమించే మహోన్నత లక్షణాలు క్రీస్తులో కనబడుట వలననే చరిత్రను లెక్కించుటకు ఆయనను మధ్యవర్తి అనగా శకపురుషునిగా గౌరవించారు. లోకాన జన్మించిన వారందరి జనన, మరణ దినాలు లెక్కించు క్రీస్తుశకం వల్ల ఆయన శకపురుషుడై అందరి కంటే 'మహోన్నతుడు' అయ్యారు. ప్రభువైన యేసుక్రీస్తు జీవించుటలో ఎంతో పరిశుద్ధత కనబరిచారని బైబిలు సాక్ష్యమిస్తుంది. బైబిలు యేసుక్రీస్తుని గూర్చి సాక్ష్యమిచ్చినట్లు మరే గ్రంథమును మరెవ్వరి గూర్చి సాక్ష్య మివ్వకపోవుట ఒకింత ఆశ్చర్యమే!

యేసు మాటల్లో పరిశుద్ధత, చేతల్లో పరిశుద్ధత, బోధలో పరిశుద్ధతను బైబిలు స్పష్టీకరిస్తుంది.

ఏలా చూచినా యేసుక్రీస్తు జీవితం ప్రత్యేకంగా కనబడుతుంది.

యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించిన క్రైస్తవులెందరో తమ జీవితాలలో మార్పును లోకానికి స్పష్టంగా కనబరుస్తూ సాక్షులుగా జీవిస్తున్నారు.

అంతెందుకు, మన దేశంలో గొప్ప నాయకునిగా పేరొందిన గాంధీజీ పలికిన, బహుప్రాచుర్యంలో వున్న "నీ కుడి చెంప మీద కొడితే ఎడమ చెంప చూపించు" అన్నమాట యేసు పలికినదని ఎందరికి తెలుసు? తాను జీవించిన దినాల్లో అనగా నేటికి సుమారు 19 వందల సంవత్సరాలకు పూర్వమే ప్రభువైన యేసుక్రీస్తు పలికినట్లు బైబిలుర సాక్ష్యమిస్తుంది. సత్యాగ్రహమును గాంధీజీ లోకానికి పరిచయంజేసినట్లు మనం భావిస్తున్నాం.

అంతకుపూర్వం ఎవరైనా స్వరాజ్యం సాధించాలంటే యుద్ధం చేయాల్సిందే.

గాంధీజీ ఎటువంటి యుద్ధం చేయకుండానే సత్యాగ్రహము వలనను ఇతరనేక అహింసా పద్దతులతోనూ స్వాతంత్ర్యము సాధించినట్లు మనకు తెలుసు. బ్రిటిష్ పాలకుల ముందు గాంధీజీ చూపిన సత్యాగ్రహ విధానం ప్రభువైన యేసుక్రీస్తు శిలువకు అప్పగింపబడక మునుపు చూపినట్లు మనం బైబిలును బట్టి తెలుసుకోవచ్చు. అందుకు అక్షర సాక్ష్యమే..

**ప్రధాన యాజకులును, పెద్దలును యేసు క్రీస్తు మీద నేరము మోపినప్పుడు ఆయన ప్రత్యుత్తర మయ్యలేదు. కాబట్టి అధిపతియైన పిలాతు నీమీద వీరెన్ని నేరములు మోపుచున్నారో నీవు వినలేదా? అని ఆయనను అడిగెను. అయితే ఆయన "యొకమాటకైనను" అతనికి ఉత్తర మియ్యలేదు గనుక అధిపతి మిక్కిలి ఆశ్చర్యపడెను.** ★

పై లేఖనంలో... దోషారోపణ జరిగినపుడు ఎవరైనా వాదించుట కద్దు.

ప్రభువైన యేసుక్రీస్తు అందుకు భిన్నంగా మౌనం వహించారు. ఆరోజుల్లోనే కాదు నేటి దినాల్లో కూడా ఎవరైనా మనపై నేరారోపణ చేస్తే ఊరుకుంటామా? ఊరుకోము. కాని యేసుక్రీస్తు నాడే మౌనం వహించుట ద్వారా ప్రపంచానికి సత్యాగ్రహాన్ని తెలియజెప్పారు. యేసు స్వస్థపరచిన వానిగా, బ్రతికించిన వానిగా మరెందరినో మంచి మార్గాన నడిపినవానిగా గుర్తింపబడ్డారు. అయిననూ ఆయన అధిపతి యెదుట "నేనురాజునే" అని తప్ప మరేమియు పలుకలేదని బైబిలునందు స్పష్టంగా గోచరిస్తుంది. మౌనంగా ఆయనుంటూనే తను అనుకున్నది సాధించినట్లు కనబడుతుంది. ఆయన బోధించినది దేవుని గూర్చిన జ్ఞానం. అది నేడు బైబిలు రూపంలో లోకాన విలసిల్లుతుందన్నది నిజం. ఆయన మౌనియై యెషయా ప్రవక్త ద్వారా పాతనిబంధనలో వ్రాయించిన లేఖనం నెరవేర్చారని గ్రహించాలి. ఆవిధంగా లేఖన నెరవేర్పుగావించి తాను నెరవేర్చాలనుకున్న దేవుని చిత్తాన్ని నెరవేర్చారు యేసు. తద్వారా దేవునికి ఇష్టమైన కుమారునిగా లోకాన ఆనాటి నుండి నేటివరకు గుర్తించబడ్డారు.. గుర్తించబడుతూనే ఉంటారు. యేసుక్రీస్తు మాదిరిగా దేవుని ఇష్టాన్ని ఎరిగి జీవించువారెవరైనా లోకాన ఉన్నతులుగా జీవిస్తారనేది నిర్వివాదాంశం. యేసుక్రీస్తు నెరవేర్చిన ప్రవచన లేఖనమేమిటో కూడా ఒకసారి చూద్దాం....

**అతడు దౌర్జన్యము నొందెను. భాదింపబడినను అతడు నోరు తెరువలేదు. వధకు తేబడు గొర్రెపిల్లయు బొచ్చు కత్తిరించువానియెదుట గొర్రెయు "మౌనముగా" యుండునట్లు అతడు నోరు తెరవలేదు.** ★

ఎవరైనా ప్రభువైన యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరించుట మతము మారుట కాదని గ్రహించాలి. మతాలు లోకాన మనమేర్ప రచుకున్నవే గానీ, దేవునిచే ఏర్పరచబడలేదని గ్రహించుకుందాం, మనందరికి దేవుడు ఒక్కడే! ఆయనే మనందరికి తండ్రియని బయల్పరచిన ప్రభువైన యేసుక్రీస్తుని 'మహోన్నతుని'గా మా జీవితాలలో స్తుతిస్తున్నాం. దేవునిని దేవునిగా మహిమపరచిన ప్రభువైన యేసుక్రీస్తు బోధలే క్రైస్తవులు నేడు లోకాన ప్రకటిస్తున్నారు. మిడిమిడి జ్ఞానం గల బోధకుల వలననే కొన్ని చోట్ల క్రీస్తు విమర్శింపబడుట జరుగుతుందని పండితులైన క్రైస్తవులు భావిస్తున్నారు. ఈ విషయమై బోధకులు కూడా దేశ సార్వభౌమత్వానికి గానీ, ప్రజల మనోభావాలను నొప్పించు విధంగా గానీ తమ బోధలు ఉండకుండేట్లు తగు జాగ్రత్త వహించాలి. ఇతర మతాల్ని గానీ, వారు ఆరాధించే వాటిని గానీ కించపరచు అధికారం ఎవ్వరికి లేదని గుర్తించాలి. అలా ఎవరైనా పొరపాటున ప్రవర్తిస్తే సరిచేసుకోవాలే గానీ వితండవాదాలకు దిగరాదు. బలవంతంగా ఎవ్వరూ ఎవ్వరినీ మార్చలేదని గుర్తెరగాలి. ప్రజల ఆలోచనాధోరణిని మంచివైపు మళ్లించుటకే ప్రయత్నించాలి. మానవత్వం మన ప్రతి అడుగులో కనబరచాలి. అప్పుడు మనమే లోకాన ఉన్నతులముగా గుర్తించబడగలం. అలాగున ప్రవర్తించు క్రైస్తవులందరు "మహోన్నతుడు" అయిన యేసుక్రీస్తును లోకాన బలంగా ప్రకటిస్తారు. దేవుడు మనకాశక్తిని నిరంతరం దయ చేస్తుందన్నందుకు 'దేవునికి స్తోత్రము'.

# కేంద్ర మంత్రుల్లో క్రైస్తవుల్లేరా? అయితేనేం?!

అవును, మీరు పైన చదివించి నిజమే! దీనిపై క్రైస్తవుల్లో చర్చలు బలంగానే సాగుతున్నాయి. ముస్లింలకు, బౌద్ధ మతానికి కేంద్ర మంత్రి వర్గంలో చోటుంది కాని, క్రైస్తవులకు చోటేలేదాయని క్రైస్తవనాయకులు బాధపడుతున్నారు. ప్రభుత్వాలు, అధికారములు దేవునిష్టప్రకారంగానే ఏర్పడతాయన్నది బైబిలెరిగినవారి బోధ. దానికి అతీతంకానట్లే ఉంది ప్రధాని నరేంద్రమోదీ మంత్రివర్గం! అదెలా? అన్పిస్తే ఇది చదవాల్సిందే..!

**ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వంలో...బైబిల్లో...**

| | |
|---|---|
| **స్వయం ప్రతిపత్తి కలిగిన మంత్రులు : 39** | పాతనిబంధనలో **–39** గ్రంథాలు |
| **సహాయ మంత్రులు** (ఒకరు స్వయం ప్రతిపత్తి కలిగి ఉన్నా సహాయ మంత్రిగా కూడా ఉన్నారు.) : **27** | కొత్తనిబంధనలో **–27** గ్రంథాలు |

ప్రధానితో కలసి మొత్తం మంత్రులు – **66.** బైబిల్లో మొత్తం గ్రంథాలు – **66**

ఈ లెక్క విచిత్రంగా లేదూ!! అది దైవానుగ్రహమేమో!! మనందరం ప్రభుత్వ సుపరిపాలన కోసం ప్రార్థించాల్సిందే!!!

**క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమపరుస్తున్నాం. తద్వారా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయండి. మరింత వివరణ తదుపరి పేపర్లలో చదవండి. -ఎడిటర్**

# భ్రష్ట బోధలు చేస్తూ దొంగ సాక్ష్యాలు చెబుతూ అమాయకుల్ని మోసగిస్తున్న పరవస్తు

❑ ఇతను జ్ఞానం నేర్పుతాడట! ఇతనికే జ్ఞానం లేదు!! ❑ ఇతని కుటుంబానికే మంచి సాక్ష్యం లేదు! ఇంకొకరిని విమర్శిస్తున్నాడు. ❑ దైవజ్ఞానం మంచి జీవనాన్నిస్తుంది. అది లేని వారు జ్ఞానులెట్లవగలరు? వారికి మంచి జీవనం ఎట్లుంటుంది? ❑ ఇదీ మా కుటుంబం.. సాక్ష్యమని 'క్రైస్తవనాడు' చెప్పగలుగుతుంది.. చెబుతూనే ఉంది.. అది మమ్మెరిగిన వారందరికీ తెల్సిందే. ❑ పరవస్తు సూర్యనారాయణ రావు అలా చెప్పగలడా? చెప్పలేడు అన్నది ఆయన్ని బాగా ఎరిగిన వారందరికీ తెలుసు. ❑ ఇతనికి 'జ్ఞానం' లేదన్నదానికి ఆయన రచనలే సాక్ష్యాలు. బైబిల్లో ఆమాత్రం ఈమాత్రం పట్టున్నవారందరికీ అది తెల్సిపోతుంది. ❑ ఇప్పటి వరకు గర్భగుడిలో (అసలు అప్పుడక్కడ గుడేలేదు) యేసే కనబడ్డాడని చెప్పేవాడు. విశాఖ మీటింగులో దాన్ని మార్చేశాడు. యేసు 'వెలుగులా' కనబడ్డాడట! ఆయన స్వరం ఇతగాని 'తాత' స్వరంలా విన్పించిందట. ❑ బ్రతుకే అబద్దాలతో నెట్టుకొస్తూ, విశ్వాసుల్ని శాపాలతో భయపెడుతూ కోట్లు సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకున్న ఇతగాడు 'క్రైస్తవనాడు'ని గురించి మాట్లాడుట, ఛాలెంజ్ చేయుట హాస్యాస్పదం. 'క్రైస్తవనాడు' ఇతగాడి గురించి రాస్తున్నదంతా నిజం. దాన్ని తప్పని పరవస్తు ఎప్పటికీ నిరూపించలేడు. అది 'క్రైస్తవనాడు' రాత. దాన్ని తప్పని నిరూపించుట ఎవరితరమూ కాదు. దేవుని భయంగలవారము. నిజాలనే రాస్తాం. వాక్యాలకు సంబంధించిన వివరణలు సత్యాన్ని నిర్ద్వంద్వంగా నిరూపిస్తాయి. విశాఖలో మీటింగుల సంపూర్ణ విశ్లేషణతో ఇతని బోధలెంత సత్యదూరమో తెలుపనున్నాం. ఇతని మోసాల్లో ఎవరూ పడకుండేట్లు ఆ యా వివరణలు వీలున్నంత మందితో పంచుకోండి. మేమిచ్చే వివరణలు బైబిలుకు అనుకూలంగా ఉన్నాయో లేవో పరీక్షిస్తే మీకే తెల్సిపోతుంది. విశ్వాసుల కాపర్ల ప్రయోజనార్థం మేమిట్టి మోసగాళ్లను, వారి మోసాలను ప్రచురిస్తూనే ఉంటాం. ఎవరూ మోసపోరాదు. తమ కష్టార్జితాన్ని మోసగాళ్లకిస్తే వారు ధనవంతులుగా చలామణి అవుతు, దర్పం వెలగబెడుతూ మరింత మందిని మోసం చేస్తారు. జాగ్రత్త సుమా!



చిన్న పిల్లలను అడ్డుకున్న వారిని యేసు గద్దించి తనయొద్దకు వారిని తీసుకురండన్నట్లు బైబిలు సాక్ష్యమిస్తుంది. అందుకు విరుద్ధంగా విశాఖలో పరవస్తు ప్రవర్తించాడు. ఓ పిల్లాడు ఏడిస్తే సాతాను ఆటంకమన్నట్లు మాట్లాడుతూ ఆ బిడ్డను తీసుకుని బయటకు పొమ్మనుట అతనియెడల అసహ్యం పుట్టించిందని నాడు విశ్వాసులు మాట్లాడుకున్నారు. ఒకప్పుడు ఇతగాని మీటింగులకు వేలల్లో జనమొచ్చేవారు. నేడు మాత్రం ఆ సంఖ్య సుమారు 200మందికి చేరుట కడుశోచనీయం. విశాఖ విశ్వాసులకు, కాపర్లకు ఇతడు జ్ఞానం నేర్పుతానంటున్నాడు. మరోసారి ఒకరోజు సభపెడతాడట. ఇతని యొద్ద జ్ఞానం నేర్చుకునేంత పరిస్థితి విశాఖవాసులకు లేదన్నది కాపర్ల, విశ్వాసుల మాట. విశాఖలో ప్రతి ప్రాంతంలో ఇతగానికంటే బైబిలు జ్ఞానం ఎరిగినవారున్నారన్నది అతడు ఎరుగుట మంచిదని అనేకులు హితవు పలుకుతున్నారు.

ఇతని గురించి రాసిన రాతల్లో అతడి గురించి ఏక వచన ప్రయోగం చేయుటకు కారణం.. అతడి బోధల్లో చాలాసార్లు యేసు / దేవుడు చెప్పా'డు', చేసా'డు' వెళ్లా'డు' అంటూ బోధించుటే. ఆ విషయం అతడి బోధలు ఆలకిస్తే తెల్సిపోతుందెవరికైనా! యేసు / దేవుని గురించి ఎవరైనా చెప్పేటప్పుడు యేసు ఇలా చెప్పారు, ఇలా చేసారు అని చెప్పుట సంస్కారం. అంతేగాని యేసు చెప్పా'డు', చేసా'డు' అని ఎవరూ చెప్పరాదన్నది ప్రత్యేకించి మేం చెప్పుట చాలా బాధాకరం. కొందరు సేవకులు యేసుని గురించి చెప్పేటప్పుడు గౌరవంగా సంబోధిస్తూ చెబుతున్నారు. అట్టివారందరికీ ఈ సందర్భాన వందనాలు చెబుతున్నాం. పరవస్తు ఇతరుల గురించీ అలాగే బోధల్లో వాడు, వీడు, వెధవ అంటుంటాడు. మేమేనాడు ఏక వచనం ప్రయోగిస్తూ ఇలా ఎవరిని గురించీ వ్రాయలేదు.. వ్రాయుటకిష్టపడం కూడాను. ఇతగానికి తద్వారా మరనేకులకు అర్థమయ్యేట్లు, బుద్ధివచ్చేట్లు ఇలా వ్రాయవలసి వచ్చినందుకు చింతిస్తున్నాం కూడాను.

● క్రిస్టియన్లు నరకానికి వెళ్తారు. మేము క్రిస్టియన్లము కాము అంటాడీ జ్ఞానం లేని పరవస్తు.

☛ క్రైస్తవులే క్రీస్తువారు. ఇది ఎరుగని ఇతడే అజ్ఞాని అంటారు విశాఖ క్రైస్తవులు.

● విశాఖ బాగుండాలంటే ఇతడు చెప్పినట్లు చేయాలట!

☛ విశాఖ విశ్వాసుల బాగోగులు వారే చూచుకోగల సమర్థులు. ఇతడు తన కుటుంబీకుల బాగోగులు చూచుకుంటే చాలు అన్నది విశ్వాసుల సలహా.

– బ్రదర్ వైకెయార్.

(మరింత వివరణ రాబోయే 'క్రైస్తవనాడు'ల్లో)

# యెరూషలేము యాత్ర ముసుగులో దోపిడి!

యెరూషలేములో మట్టి, ఒలీవ నూనె, యోర్దాను నది నీరు క్రైస్తవుల్ని పరలోకం చేరుస్తాయా? నరలోకంలో స్వస్థతలిస్తాయా? జీవితంలో ఓసారైనా యెరూషలేము చూడకపోతే జీవితం వ్యర్థమైనట్లా? యెరూషలేము చూస్తే బైబిలు ఎరిగినట్లేనా? యెరూషలేము యాత్రకు 'ప్యాకేజీలు' ప్రకటిస్తున్నవారు వీటికి జవాబులు చెప్పగలరా? క్రైస్తవులను నడపాల్సింది నరలోకపు యెరూషలేము వైపా? లేక పరలోకపు యెరూషలేము వైపా? ఆలోచించాలి! దీనిపై వివరణ రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో చూడండి – బ్రదర్ వైకెయార్.

ప్రార్థన తైలమనే కొబ్బరి నూనె, రుమాళ్లు, ప్రార్థన చేసేందుకు వేసుకొనే చాపలు క్రైస్తవులకు ఏమాత్రం ఉపయోగపడవు. అవన్నీ సాతానుగాడి తంత్రాలే. దేవుని వాక్యమే నరలోకంలో మనకన్ని విధాల కాపాడుతూ తుదకు పరలోకాన్ని చేరుస్తుంది.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



# ఇంతేనా..?!

**లో**కంలో కోట్లాదిమంది పుట్టారు... గిట్టారు. అలా పుడుతూనే ఉంటారు. గిడుతూనే ఉంటారు. లోకాంతం వరకు ఇది జరుగుతూనే ఉంటుందన్నది అందరూ ఎరిగిందే. ఓ ప్రాంతం నుంచి రాష్ట్రం, రాష్ట్రంనుంచి దేశం, దేశం నుంచి ప్రపంచవ్యాప్తంగా పుట్టి గిట్టిన వారిలో ఠక్కున గుర్తొచ్చే పేర్లు కొన్ని మాత్రమే! గుర్తు చేసుకుంటూపోతే మరికొందరి పేర్లు జ్ఞాపకానికి వస్తాయి. వాటిలో లోకానికి మంచి చేసిన వారినే గౌరవిస్తాం. చెడుచేసిన వారిని గౌరవించం కానీ బుద్ధి కలిగి మసలుకొనేందుకు వారిని గుర్తుచేస్తుంటాం. వారిలా జీవించరాదన్న చర్చలూ జరుపుతుంటాం. ఆయా కాలాల్లో పుట్టిగిట్టిన అనేకులను గురించి అనేక విధాలుగా జ్ఞప్తికి తెస్తూ ... చర్చిస్తూ... వారిని ఎందరికో మాదిరిగా చూపుతూ జీవించి 'పోతున్న' వారే ఎక్కువన్నది కాదనలేని నిజం! ఇంతేనా...?! జీవితానికి అర్థం? అదే ఈ జీవితానికి పరమార్థమా? ఆలోచించాలి. లోకంలో జీవించి ఉన్నప్పుడే మనమేదైనా చేయగలం. చేసేసమయంలో వృధా చర్చలతో కాలయాపన చేస్తే ఎవరికేం లాభం? ఎవరిని గూర్చో చర్చించుకుంటూనే 'పోతే' ఏం లాభం? లోకంలో పుట్టిన ప్రతీవారూ తమ భవిష్యత్తులో ఓ చర్చకు లేక ఓ మాదిరికర జీవితానికి ప్రతీకగా నిలవాలన్నది గుర్తించాలి. ఆచరణలో ఇది పెద్ద విషయమేం కాదు. కష్టం అంతకంటే కాదు. అందుకు చేయాలనుకున్న పనిని వాయిదా వేయక... వివేచిస్తూ ఓ అడుగు ముందుకేస్తూ చేయడమే. మిగతా అడుగులకు మార్గాలవే తెరుచుకుంటాయి. ఇది ప్రసిద్ధి చెందిన వారి జీవితాల్లో జరిగిందే సుమా! ప్రయత్నిస్తే అందరిలోనూ జరగక తప్పదు. రాబోవు తరానికి మన జీవితాలే మార్గాలు చూపాలి. ఆ మార్గం సుళువైనదై... మేలైనదై ఉండాలన్నది గమనార్హం.

(ఇది మునుపటిదే పాఠకుల కోరికపై మరలా ఇవ్వడమైనది.)

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి" ★

సం॥ చందా 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 8885362270 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

Online A/C : CHRISTAVANAADU, Current A/C : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsha Nagar Branch, Visakhapatnam - 530 040
IFSC Code : ANDB1111396

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వైకె.రాజు, రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

'క్రైస్తవనాడు' ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ 'దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం' శీర్షిక ముఖ్యోద్దేశము.

## బైబిల్లో సైంటిఫికల్ ఎర్రర్స్ ఉన్నాయా!

ఉన్నాయనే అనేకులు వాదిస్తున్నారు. అనేక సందే హాలను లేవనెత్తుతున్నారు. ఆయా సందేహాలు, అందుకు తగ్గ వివరణాత్మక జవాబులు బ్రదర్ వైకెయార్ ఇవ్వనున్నారు. ఇందు కొన్ని ఇప్పటి వరకు ఎవరూ చెప్పనివీ గలవు. కనీ వినీ ఎరుగని వివరణలు రాబోవు పేపర్లలో పాఠకులు చూడగలరు. సంభ్రమాశ్చర్యాలకు లోనుకాగలరు.

**భూ**మి మీద ప్రతిజీవం యొక్క మనుగడకు నీరు, గాలి ముఖ్యమైనవి. ఏ గ్రహంలోని లేని జీవాధారమైన వాయువు (గాలి) భూమిమీదే ఉంది. వర్షం రూపంలో దేవుడు మనకు నీటిని దయ చేస్తున్నాడు. వర్షం కురవటానికి కూడా ఒక పద్ధతిని దేవుడు పెట్టారు. సూర్యని వేడిగల కిరణాలు సముద్రం మీదపడి సముద్రం నుండి లేచిన ఆవిరి మేఘంగా మారి వర్షంగా కురుస్తుంది. భూమి మీద ప్రతియేటా మూడు కాలాలుగా వర్ణించబడింది. 1) వేసవికాలం 2) వర్షాకాలం 3) చలికాలం. వీటిని గూర్చి ఒకసారి ఆలోచిస్తే మనం నివసించటానికి భూమిని నిర్మించిన దేవుడు ఈ కాలాలను విభజించటం దేనికి? ఏదో ఒక కాలం సంవత్సరమంతట ఉంటే సరిపోతుంది కదా అని అనుకుంటే మరి దేవుడికి తెలియదా? దేవుడు మర్చిపోయారా? మర్చిపోవటం మానవునికి అలవాటు, దేవునికి కాదు. దేవుడు ఏదియు మర్చిపోడు. ఎందుకంటే దేవుడు భవిష్యత్తు ఎరిగినవాడు. సంవత్సరమంతటా ఎండకాస్తే మానవ మనుగడ నశిస్తుందనుటకు మనకెటువంటి సందేహమును ఉండదు. రెండు మూడు రోజులు ఎండ గట్టిగా కాస్తే వడదెబ్బకు, వడగాలులకు కొంతమంది చనిపోతున్నారు. కొంతమంది ఎండలకు తాళలేక ఇంటినుండి బయటకేరారు. రెండు, మూడు రోజుల ఎండకే ఇలా అయిపోతుంటే సంవత్సరమంతటా ఉంటే భూమి మీద జీవం అన్నదే సమసిపోతుంది. వర్షాకాలం, చలికాలం కూడా అటువంటివే! వర్షానికి ఊరులు మునిగిపోవడం చలికి ఎంతోమంది చనిపోవడం నిరంతరం చూస్తుంటాం. ఎండాకాలం వస్తే వర్షాలు పడితే బాగుంటుందని, వర్షాకాలం వస్తే వెచ్చగా ఉంటే బాగుంటుందని, చలికాలం వస్తే ఎంత త్వరగా ఎండకాస్తే అంత బాగుంటుందని అనుకుంటాం. మరి దేనికీ ఇమడలేనని మనుషులు సంవత్సరాన్ని మూడు కాలాలుగా విభజించిన దేవుని జ్ఞానాన్ని, ఆయన మనపై చూపిన ప్రేమను గ్రహించుకొని బ్రదకవలసిన అవసరం గలవారే సుమా! ఎందుకంటే భూమిమీద జీవించే మనుష్యులకు ఏలోటూ లేకుండా చూసుకుంటున్న అద్వితీయ ప్రేమామయుడే దేవుడు. ఇది దేవుడు మనమీద చూపించిన ఉచిత కృపాసత్య సంపూర్ణ ప్రేమ. ఎన్ని తప్పులు చేసినా కూడా సహించి వర్షాలను కురిపిస్తున్నాడు.



వై.ఎల్.రవిరాజు
ఎడిటర్ పెద్దకుమారుడు

**ఉదయం సాయంత్రముల ఉత్పత్తులను నీవు సంతోష భరితములుగా చేయుచున్నావు. నీవు భూమిని దర్శించి దాని తడుపుచున్నావు.**

పై వాక్యము బట్టి దేవునికి మనమీద ఉన్న ప్రేమ ఎట్టిదో మనకు అర్థం అవుతుంది. ఆయన భూమిని దర్శిస్తున్నారని తడుపుచున్నారని చెప్తున్నారు.

**వర్షం కలుగునట్లుగా ఆయన మెరుపులు పుట్టించును. తన ధనాగారములలో నుండి గాలిని రావించును.**

వర్షం రావటానికి ముందు ఆయన మెరుపులు పుట్టిస్తున్నారు. మేఘాలు ఎంత దట్టంగా వచ్చినా మెరుపు పుట్టకపోతే వర్షం కురవదని మనకు తెలుసు. గాలిని ఆయన తన ధనాగారములలో నుండి రప్పిస్తున్నారు. మనం ఆ గాలిని ఎన్నో రకాలుగా కలుషితం చేస్తున్నాం. కలుషితం అయిన గాలిని పీల్చితే ఎవ్వరైనా చనిపోవాలి.

ఎంతో మంది ఆ గాలిని పీలుస్తున్నా చనిపోవటం లేదు. ఎందుకంటే దేవుడు ఎప్పటికప్పుడు తన గాలిని మనకోసం పంపిస్తున్నారు.

**భూదిగంతములనుండి ఆవిరి లేవచేయువాడు ఆయనే వాన కురియునట్లు మెరుపు పుట్టించువాడు ఆయనే. తన నిధులలో నుండి గాలిని ఆయన బయలువెళ్లజేయును.**

మనకు జీవనాధారంగా ఉన్న గాలి, నీరునే ఆయన తన శత్రువులను (మాట వినకపోయిన వారిని) నాశనం చేయుటకు ఉపయోగించుకుంటున్నారు. ఉదాహరణ నోవాహు జలప్రళయం. మరకి జీవాన్ని ఇచ్చే వాటిని మనం జీవంగా వాడుకుంటామో లేక నాశన కారకంగా మలచుకుంటామో అది మన చేతులలో ఉంది.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ.

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Call : 8885362270

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU, 18-441/5
Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili,
Old dairy farm (Po), Visakhapatnam - 530 040.
A.P., INDIA. Call : 9346960601 / 9490266640
christavanaadu@gmail.com & christavanaadu1@yahoo.co.in

THE DELIBERATE NEED OF OUR NATION AT PRESENT :

# civilization or evangelization?


I greet you in the most wonderful name of My Lord and Saviour Jesus Christ. Especially on the eve of first Anniversary of Christavanaadu. It is my earnest Prayer that God will bless each edition to be a great edification to the Christian Community and bring glory and honour to God.

Our Nations population is growing so fast, but the growth of the Church is not capable enough to evangelise such mighty increase of population.

The Challenge is so great that is to meet the real need of our nation. Our nation's population is so great. Science and technology, medicine and education reached unto paramount heights. But most of the people are not able to rise up in spritual heights. Most of them are sinking in such a terrible society where there are no moral heights. Lawlessness is increasing day by day because man has fallen intellectually, physically, socially and spirituality. Sin is increasing everywhere and in all walks of people. Sin is reigning upon the humanity. People are being corrupted and caltivated in many areas of life. Religion and education miserably failed to bring an impact on the lives of millions around the globe. We need to recognize the spiritual emptiness in personal lives, family lives and in the society at large. Many of the people are neglecting the priorites in life. Most of the people are defeated, depressed, discontented, discouraged, and backslidden even in the congregation.

Our nation to-day is facing many problems because of ineffective leadership both in Educational & Religious Organisations. Younger generation is being confused seeing the tragedy of weak men placed in higher positions. Moral standards are almost deteriorated. One of the failures of the present day church is interest in the traditions and commandments of men according to **Mathew 15:9.** We have many professional men, highly talented and learned but not annoited by God.

In view of such critical conditions of the nation - The Church ought to recognise its deliberate need and the greastest responsibility to meet the need of the increasing population. The Church need a mighty revival, which means "bringing back to the freshness of life". Christians coming back to experience a new kind of life, the abundant life which is promised by Jesus Christ. This revival involves not just a reformation but conviction of the exceeding greatness of sin, regeneration and a great cleansing. It also involves responding to the infalliable and indispendsable word of God.



Bishop Rev. Dr. M.A. Paul

The Church lost its vision, that is a revealation from God which is higher than any human method and counsel. As we all know -- where there is no vision, people perish. So the church must come back to the vision of the early Church that is to reach the unreached millions. So the desperate need of our nation is not civilization but **Evangelization.** Evangelism is the heart beat of the Church. It is the Birth of Chirst, Death of Christ and Resurrection of Jesus Chirst. He is the only source of peace, happiness & joy to the entire world. Only through this Gospel, people shall be liberated from the bondage of sin, sickness and Satan. This gospel has such a great power to influence all classes of people irrespective of caste, creed religion and culture. Revival brings a breakthrough inside the church in the lives of the people. Through evangelism, we can see a great change in our generation. Evangelism is not just an activity but it is the work of the Holy spirit. **It is the wonderful and most glorious ministry of Holy spirit.**

God is not seeking for better men and women or better methods to influence the millions of people because God will never annoint the better methods of the people. God is truly seeking for committed, faithful and dependable men who will surrender their lives for this great unfinished task.

**What is your contribution in this Glorious Ministry?**

# నిత్యనివాసం



**వివేకవతి.జో.**
అధ్యక్షులు
నెల్లిమర్ల బాప్టిస్ట్ సంఘం

పరలోకమే - నా పౌరసత్వమున్నదేశము -
పవిత్రులుండునదె -
నా నిత్య నివాసము.
పరముజీవమునిచ్చు - పరమానందమొసగుదేశం
- నా నిత్య నివాసము.
పసిడి సౌధాల - ప్రదీప్తకాంతులున్నదేశం
- నా నిత్య నివాసము.
పరిశుద్ధులైన వారుండుదేశం - క్రీస్తుతో కూడ
నిత్య రాజ్యమ్ము
సేతురచట అదె - నా నిత్య నివాసము.
పరిశుద్ధ పట్టణం - నా దేశం - నూతన యెరుషలేం - నా నిత్య నివాసము
పట్టణ పునాదులు - పండ్రెండు ముత్యములతో కట్టబడిన నా దేశము
- నా నిత్య నివాసము
ప్రభావము - ఘనత - మహిమ - నిత్యము - గొఱ్ఱెపిల్ల క్రీస్తుకే నంచు
పొగడబడుచున్న దేశము - నా నిత్యనివాసము
ఫలములున్నదేశం - అవి నిత్యజీవఫలములు - నిత్యముండునదె
- నా నిత్యనివాసము
పరలోకమందున్న నా దేవుని మహిమ గలది నా దేశం - ధగ ధగ మెరియు
రత్నములుండునదె - నా నిత్యనివాసము
ప్రకాశించుటకు -సూర్యుడు చంద్రుడుండని దేశం గొఱ్ఱెపిల్ల దీపకాంతి
నిత్యముండునచుట అదె - నా నిత్య నివాసము
ప్రభువులకు ప్రభువు - రాజులకు రాజు - సత్యవంతుడున్నదేశం
- నా నిత్య నివాసము
ప్రభువే - ప్రకాశించుదేశం - యుగయుగములు - నిత్యముండునది నా దేశం
- నా నిత్య నివాసం.

## అన్ని దేవుడే చేయరు... మనం చేయాల్సినవీఉన్నాయి



క్రైస్తవుల్లో ముందుతరం బోధలవల్ల అన్నీ దేవుడే మన యెడల చేస్తారన్న నమ్మకం బలంగా పాతుకుపోయింది. అది తప్పు. మనం చేయాల్సినవి మనం చేయాలి. ఆ తర్వాతే దేవుడు మనయెడల చేయాల్సింది చేస్తారు. ఇది అందరికీ తెలియాలి. ఇందుకు బైబిల్లో చాలా రుజువులున్నాయి. లాజరును వెలుపలికి పిలిచినప్పుడు సమాధికి అడ్డుగానున్న రాయిని అక్కడున్న వారిని తొలగించమన్నారు. వారు తొలగించారు.. ప్రభువు లాజరును బతికించారు.

దేవుడు మనయెడల ఏ కార్యం చేయాలన్నా మనం చేయాల్సినవి ఉన్నాయన్నది ఎరిగి అవి మనమే చేయాలి. అప్పుడే దేవుని గొప్ప కార్యాలు మనలో జరుగుతాయని ఈ మధ్యే విశాఖలో జరిగిన ఓ మీటింగులో 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ (విజయనగరం) వివరించారు.

**మనవి :**

ఈ నెల కూడా సమయాభావం వల్ల 1-15 & 16-28 'క్రైస్తవనాడు' పేపర్లను కలిపి పాఠకులకు అందిస్తున్నాం. 'క్రైస్తవనాడు' 10వ, సం॥ ప్రత్యేక సంచిక పనుల్లో ఉండుటే అందుక్కారణం. సం॥ ముగిసేటప్పటికి అనగా ఈ ఆగస్టు నెలలోపు పేజీల్లో ఏ లోటూ లేకుండా ఉండేందుకు ప్రయత్నిస్తామని పాఠకులకు సవినయంగా మనవి చేసుకుంటున్నాం. ఆశ్చర్యం కలిగించే విధంగా అందున్న విషయాలు అనేకులకు మీరే తెలిపే విధంగా ఉండేట్లు తీర్చదిద్దనున్నాం. దానికోసం ప్రార్థించగలరు. **- ఎడిటర్**

**మీరు ఆశ్చర్యపోయే వివరణలతో భద్రపరచుకొనే విధంగా రూపుదిద్దుకోనున్న 'క్రైస్తవనాడు' 10వ, సం॥లో ప్రవేశిస్తున్న సంధర్భాన వెలువడే 'ప్రత్యేక సంచిక'**

వచ్చే ఏడాది (ఈ ఆగస్టు)కి 'క్రైస్తవనాడు' పేపరు పదవ సంవత్సరాన అడుగిడుతోంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల్లోనున్న అన్ని జిల్లాల్లో 'క్రైస్తవనాడు' కుటుంబం ప్రర్యటించనుంది. మిమ్మల్ని కలుస్తుంది. ప్రత్యేక సంచికకు సంబంధించిన వివరాలను తెలుపుతుంది. మీ దగ్గర అందుకు సంబంధించిన వివరాలుంటే వాటిని సేకరిస్తుంది. ఆ సంచికలో ప్రచురిస్తుంది. అవేగాక బైబిలుకు సంబంధించిన ఎన్నో నూతనాంశాలను ఆ సంచికలో వాక్యానుసారంగా వివరిస్తుంది. అందుకు మీ ప్రార్థనా సహకారాలు తప్పనిసరి. మీ మీ కుటుంబ ప్రార్థనల్లో ఆ **'దశమ వార్షికోత్సవ ప్రత్యేక సంచిక'**ను గురించి గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం.

**- ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల 'క్రైస్తవనాడు' కుటుంబం.**

**లోకోక్తి**

జీవితంలో ఒక తలుపు మూసుకుపోతే మరో తలుపు తెరుచుకుంటుంది. కాని, మనం మూసుకుపోయిన తలుపువైపు చూస్తు కుమిలిపోతాం తప్ప మనకోసం కొత్తగా తెరుచుకున్న తలుపును గమనించం
- అలెగ్జాండర్ గ్రాహంబెల్.




# దేవుని సేవలో నమ్మకంగా ఉండాల్సిందే!

**'తన పరిచర్యకు నియమించి 'నమ్మకమైన' వానిగా ఎంచినందుకు, నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను'** 1తిమోతి 1:12,13. ఇవి తిమోతికి పౌలు వ్రాసిన మాటలు. మనం నమ్మకస్తులమని ప్రభువు మనలను పరిచర్యకు పిలువలేదు. మనం నమ్మకస్తులుగా నుండుటకు ప్రభువు మనల్ని పిలిచారు. ప్రభువు పరిచర్యలో గొప్పగా వాడబడటం అనేది గొప్పదే కాని నమ్మకముగా ఉండటమనేది అంతకంటే గొప్పది.

దేవుని పరిచారకులుగా, సేవకులుగా, కాపర్లుగా ఉండుటకు కావలసిన ముఖ్య లక్షణం – **నమ్మకత్వం!**

ఎంత డబ్బుగల సేవకులైనా, పేరు ప్రఖ్యాతులున్న దైవజనులైనా, వారు నిర్వహించే సభలకు లక్షలాది ప్రజలు తండోప తండాలుగా తరలి వచ్చినా, దేవుడు వారిలో చూచేది మాత్రం **నమ్మకత్వమే.** అది లేనివారందరూ చేరేది సాతాను చేతుల్లోకే. అట్టివారి జీవితం ఎలా ముగుస్తుందో తెలిపేందుకు ఎన్నో రుజువులు బైబిల్లోను, లోకంలోను మనకు కనబడుతూనే ఉంటాయి.

పూలదండలు వేయించుకొని, శాలువాలతో సన్మానాలు చేయించుకొని, గొప్ప బిరుదులు ధరించుకొని అందరిచే పొగడించుకొని, అందరినోటా గొప్పవాడండీ అని పిలిపించుకొనినప్పటికీ సేవలో నమ్మకత్వం కనపరచకపోతే దేవుని దృష్టిలో ఇస్కరియోతు యూదాలాంటివారే కాగలరు. దీన్ని అందరు గమనించి భయభక్తులతో సేవ చేయాలి.

ప్రియ సేవకులారా! రేపు నిత్యత్వంలో మీరు, నేను మన ప్రభువు నోటనుండి – **భళా నమ్మకమైన మంచి దాసుడా, నీవు ఈ కొంచెములో నమ్మకముగా ఉంటివి... నీ యజమానుని సంతోషములో పాలుపొందుము** (మత్తయి 25:21,23) అనిపించుకునే విధంగా ఉండాలన్న ఆసక్తితో సేవచేయాలి.

## సేవకులిలా లేరా?!

తన సేవకులు నమ్మకంగా ఉంటారని దేవుడు అనేకమైన ఆత్మలను వారికి అప్పగిస్తుంటే ఆ ఆత్మలయెడల బహు జాగ్రత్త కలిగి ఉండాలి. లేకుంటే ఈ వాక్యమే తీర్పరి అవుతుంది. **దేవుడైన యెహోవా వాక్కు యెహేజ్కేలుకు ప్రత్యక్షమై.... తమ కడుపు నింపుకొను ఇశ్రాయేలీయుల కాపరులకు** శ్రమ (యెహెజ్కేలు 34:2). ఎవరికి శ్రమ? కాపర్లకు! ఎందుకంటే గొర్రెలనబడిన విశ్వాసులు తమ కాపరులు చెప్పిన విధంగా దేవునికి ఇవ్వడంలో కచ్చితంగా ఉంటారు. కాని, కాపర్లు మాత్రం గొర్రెలను సరిగ్గా మేపలేని పరిస్థితి మనకు ఈ దినాల్లో కనబడుతుంది. వారు ఇచ్చిన కానుకలుతో, దశమ బాగాలతో జీవిస్తూ ఎలా వారిని పోషించాలి లేక మేపాలి? వారిని ఎలా వాక్యంలో పెంచాలి? అన్నది ఆలోచించే సేవకులు ఈ దినాల్లో చాలా అరుదు. విశ్వాసులిచ్చే కానుకలతో వారి కడుపులు నింపుకొంటూ, జీవితాలు ఈలోకంలో విలాసంగా గడుపుతున్నవారెక్కువై'పోవుట' బాధాకరం.

ఒక విశ్వాసి పని చేసే దినాన్ని జ్ఞాపకం చేసుకొంటే – అతను ఎండలో పనిచేస్తూ, ఒక పెయింటర్ అయితే గోడల మీద వ్రేలాడుతూ, ఆటోడ్రైవరైతే రోడ్లపై రాత్రింబగళ్లు కష్టపడి తిరుగుతుంటారు. ఇలా అనేకరకాలుగా విశ్వాసులు కష్టపడుతూ తాము సంపాదించినదాంట్లో దేవునికి ఇవ్వడంలో ఎంతో ఆసక్తి చూపుతున్నారు. దీన్ని కాపరులు ఏ విధంగా ఉపయోగిస్తున్నారన్నదే ప్రశ్న! కానుకలు ఇచ్చిన విశ్వాసులు మొదట్లో ఏ విధంగా సంఘంలో ఉన్నారో అదే విధంగా 10సం॥ అయిన తరువాత కూడా వారు అదే స్థితిలో ఉండటం మన కళ్లముందు కనబడే నిజం. కాని, కాపరులు మాత్రం మొదట్లో ఏమీ లేని వారిగా ఉండి, 10సం॥ గడిచేటప్పటికి వారి పరిస్థితి మారి ధనవంతులుగా చలామణి అగుటా చూస్తున్నాం. అలా ఎందుకు జరిగిందని ఆ కాపర్ల దగ్గరున్న విశ్వాసుల్ని ప్రశ్నిస్తే – దేవుడు మా సేవకున్ని ఆశీర్వదించాడండి అంటుంటారు అమాయకపు విశ్వాసులు!

దేవుడు ఏమైనా పక్షపాతా? కానుకలిచ్చిన విశ్వాసుల్ని వదిలేసి, వాటిని అనుభవిస్తున్న సేవకుల్ని ఆశీర్వదించడానికి? ఆలోచించాలి!

**పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యము. అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకం చేసుకొనవలెననియు.....** (అపొ.కా.20:35) వాక్యము చెబుతుంటే తమదాంట్లో ఏమాత్రం కూడా ఇవ్వని కాపర్లనేకులున్నారు. కొంత మంది కాపర్లు సంఘంలో పేదవారిని, ఏ కానుకలు, దశమభాగాలు ఇవ్వని వారిని అసలు పట్టించుకొనే పరిస్థితే లేదు. అట్టి వారికి హెచ్చరికే ఈ క్రింది వాక్యం.

**బలహీనమైన వాటిని మీరు బలపరచరు, రోగము గలవాటిని స్వస్థపరచరు, గాయపడిన వాటికి కట్టు కట్టరు, తోలివేసిన వాటిని మరల తోలుకొని రారు, తప్పిపోయిన వాటిని వెదకరు, అది మాత్రమేగాక మీరు కఠిన మనస్కులై బలత్కారముతో వాటిని ఏలుదురు** (యెహెజ్కేలు 34:4).

పై వాక్యం కాపర్లు ఎలా ఉండాలో ఖండితంగా చెబుతుంది. కాని, నేటి దినాల్లో సంఘాల్లో విశ్వాసులకు బలమైన ఆహారము (వాక్యాన్ని) ఇచ్చే వారు చాలా తక్కువ. కొన్ని సందర్భాల్లో వాక్యము (ఆహారము) చెప్పడానికి తగిన సమయమే ఉండదు. ఇది అనేక సంఘాల్లో కనబడుతుంది. అలాంటి చోట విశ్వాసులు వాక్యం వినేది ఎప్పుడు? స్వస్థత పొందేది ఎప్పుడు? బాధలు పోయేవి ఎప్పుడు?

వాక్యానికి చోటివ్వక మిగతా అన్ని కార్యక్రమాలకి అత్యధిక ప్రాముఖ్యతనిచ్చే కాపరులున్నారు. మరోరకం కాపర్లు విశ్వాసులు తప్పిపోతే వారిని వెదకరు. ఎందుకు తప్పిపోయారో ఆలోచించరు. తాము చేసిన తప్పుల్ని ఎత్తిచూపి విశ్వాసి మరోచోటికెళ్తే తాము సరిచేసుకోకుండా తిరిగి ఆ విశ్వాసి మీదే అనేకమైన చెడు మాట్లాడుతుంటారు. వారిపై అపనిందలేస్తుంటారు. మిగతా వారితో వారిని గురించి చెడు ప్రచారం చేస్తుంటారు. అలాంటివారిని కాపర్లనొచ్చా? ఆలోచించాలి!

వారిని మన ప్రభువైన యేసుక్రీస్తు ఏమన్నారంటే – అయ్యో దొంగలారా అనలేదు, అయ్యో వ్యభిచారులారా అనలేదు, అయ్యో నరహంతకులారా అని కూడా అనలేదు. కాని, **అయ్యో వేషదారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా..** అన్నారని మత్తయి 23:13,15,27,29 లో కన్పిస్తుంది.

## కాపర్లైనా, ప్రసంగీకులైనా, బోధకులైనా... ఇలా ఉండాల్సిన అవసరం లేదా?

ఈనాడు అసంఖ్యాకంగా ప్రసంగీకులు మన మధ్య వాడబడుతూ ఉన్నారు. చాలా సంతోషం. దేవునికి మహిమ కలుగును గాక. తాము బోధించే విషయంలో, డబ్బు విషయంలో, తమ నడత (కేరక్టర్) విషయంలో ఇతరులకు ఇచ్చే మాట విషయంలో, పరిశుద్ధత విషయంలో ఎంతమంది యథార్థంగా ఉన్నారు? లేనివారందరికీ అపొస్తులుడైన పౌలు మాటలే తీర్పులోకి తెస్తాయి జాగ్రత్త! యథార్థంగా పరిచర్య చేసిన సేవకుల్లో పౌలు ఒకడు! ఆయనిస్తున్న సాక్ష్యం అందరికీ మాదిరి కాదా?

**మీరు నా వలన ఏమి నేర్చుకొని అంగీకరించితిరో, నాయందున్నట్టుగా ఏవి వింటిరో, ఏవి చూచితిరో, అట్టివాటిని చేయుడి. అప్పుడు సమాధానకర్తయగు దేవుడు మీకు తోడై యుండును** (ఫిలిప్పి 4:9). పౌలుది ఎంతగొప్ప యథార్థత! ఎంత గొప్ప మాదిరి!

ఈ దినాల్లో ఈ మాటలు చెప్పగలిగిన వారు ఎంతమంది ఉన్నారన్నది ప్రశ్న! అలా ఉంటే నేటి సంఘాలు, సంఘాలకు వచ్చిన విశ్వాసులు ఎందుకు బాగుపడరు? బాగుపడిన వారిని చూచిన ఇరుగు పొరుగువారు అనేకమంది ప్రభువైన యేసుక్రీస్తును ఎందుకు అంగీకరించరు? తప్పక అంగీకరిస్తారు. కాని, విశ్వాసులను అలా పెంచలేని కాపర్లు ఎక్కువైపోతున్నారు.


బ్రదర్ సామ్యూల్ రాజు
విశాఖపట్నం.

అనేక సంఘాల్లో ఈ సహోదరుడంటే ఆ సహోదరుడికి పడదు, ఆ సహోదరుడంటే ఈ సహోదరుడికి పడదు. కారణం వారికి సరైన ఆహారం (వాక్యం) ఇవ్వలేకపోవడమేనన్నది సత్యదూరంకాదు.

సేవకుల జీవితాలు విశ్వాసులకు సరైన మాదిరిగా కనబడాలి. అందుకు సేవలో నమ్మకత్వం, యథార్థత కనబర్చాలి. విశ్వాసులను క్రమశిక్షణలో పెంచాలి. తమకు తామే మొదట బోధించుకొనలేని సేవకులెవరైనా ఇతరులకు బోధించే అర్హతను కోల్పోతారు. వ్యబిచరించవద్దు అని చెప్పేవారు రహస్యంగా సరసల్లాపములు జరిగించుట న్యాయమా?

నాయకులు అనేవారు గురికలిగి ఉండాలి. అలాగే నడిపించే సంఘాన్ని ఎక్కడికి తీసుకొని పోతున్నారో అది యెరిగి ఉంటాలి. నాయకత్వం అంటే అదే. సేవకుల్లో దైవాసక్తి అనగా వాక్యం యెడల ఆసక్తి తగ్గితే విశ్వాసుల్లో కార్యాలు జరగవు. అందువల్ల సేవకులు వాక్యంలో అభివృద్ధి చెందినట్లయితే సంఘమూ అభివృద్ధి చెందుతుంది.

ప్రియ సేవకులారా! దేవుని సేవలో మనందరం నమ్మకంగా జీవించాలన్నదే నా ఆశ. అనేకులు మొదలెట్టినట్లు పైసాకోసం పరిచర్య మొదలెట్టొద్దు. పరమాత్ముని దీవెనలు కోసం పరితపించుటయే సేవ.

మనకు అప్పగింపబడిన సేవను దేవుని వాక్యంతో మున్ముందుకు తీసుకెళ్లాలన్న ఆసక్తితో ప్రార్థిస్తూ కడవరకు వాక్యంలో ఎదుగుతూనే ఉందాం.

**పాఠకులకో మనవి!**

**'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే స్వశీర్షకల్లో ఇతరుల రచనలు ప్రచురించుకొనే అవకాశముంది. మీకున్న ఆలోచనను వాక్యం ద్వారా కాస్త వివరించి మాకు పంపితే చాలు. దాన్ని వాక్యానుసారంగా మరనేకుల మేలుకై మరింత విస్తరించి ప్రచురిస్తాం. బ్రదర్ సామ్యూల్‌రాజు (విశాఖపట్నం) మాకు అలా ఇచ్చిందే పై ఆర్టికల్. చదివి మీ అభిప్రాయాలు, అభ్యంతరాలు వాక్యానుసారం తెలుపగలరు. మీ రచనలు పంపగలరని కోరుతున్నాం.**

**– ఎడిటర్**

---

**తొలి జ్ఞాపకార్థ కూటమి** | **పిఠాపురం తూ.గో.జిల్లా**

### దానం దేవదాన సామ్యేల్ కుమార్

# అంతటా ముందే... తుదకు మరణంలోనూ..!




**దా**నం లాజర్‌బాబు.. పిఠాపురంలో దళితులకు ఆప్తులు. బడుగు బలహీనులకు కొండంత అండ. అంబేద్కర్ అభిమానులకు ఇష్టులు. యువతను బలంగా నడిపే నాయకులు. అడ్డురోడ్డు ప్రాంతంలో పేరెన్నికగన్న దివంగత క్రైస్తవనేత పాస్టర్ బిజెవి ప్రసాద్‌కు అల్లుడు. రెవ.డా.బి.డేవిడ్ కిరణ్‌కుమార్‌కు బావ. ఓప్రక్క క్రైస్తవంలోను, మరోప్రక్క అంబేద్కర్ ఆశయాలతో ప్రజాసేవలోను మమేకమైయున్న నాయకులు. అటువంటి నాయకునికి గతేడాది పుత్రశోకం కలిగింది. ఆయన పెద్దకుమారుడు దానం దేవదాన సామ్యేల్‌కుమార్ అనూహ్య రీతిన య్ాక్సిడెంటల్‌గా మరిణించాడు. తొలి జ్ఞాపకార్థ కూటమి జరిపారు దానం దంపతులు.

బిషప్ ఎం.మోహన రావు (విశాఖ) సందేశమిచ్చారు.


దానం లాజర్‌బాబు


బిషప్ ఎం.మోహనరావు


దానం దేవదాన సామ్యేల్ కుమార్‌ను జ్ఞాపకం చేసుకుంటూ కుటుంబానికి ఆదరణకర మాటలతో ఓదార్చినవారు



ఈయన డా.బి.డి.కిరణ్ కుమార్‌కు మావయ్య. బంధు మిత్రులెందరో పాల్గొని సామ్యేల్ కుమార్ చేసిన సేవలు, తమతో గడిపిన సమయాలు గుర్తుచేసుకుని కంటతడి పెట్టారు. ఆ కుమారుని గురించి అందరూ ఈ విషయంలో ఏకీభవించారు. చదువు నుంచి అంతటా అన్నింట్లోను ముందంజే మా సామ్యేలు.. తుదకు మరణంలోను ముందే నంటూ విలపించని వారు లేరక్కడ.

డా.బి.డేవిడ్ కిరణ్ అయితే మాట్లాడలేక పోయారు. వాడు నాకు మేనల్లుడే కాదు.. నా పెద్ద కుమారుడంటూ దు:ఖాన్ని ఆపలేకపోయారు. ఆ బాబుతో తనకు ఎంత ఎటాచ్‌మెంట్ ఉందో ఆయన మాటల్లో స్పష్టంగా కన్పడింది. దానం లాజర్‌బాబు కుమారుని కోల్పోయి ఏడాదైనా ఆ బాధ వీడలేదని, అది నెమ్మదిగా మరచి తమకు మరింత అండగా నిలబడాలని స్థానిక యువత కోరుకున్నారు. గతం కంటే ఎక్కువగా ఆయన ప్రజలకు సేవలందించాలని, అంతకంటే ఎక్కువగా ప్రభువు సేవలో మమేకమవ్వాలని 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనక రాజు నాడక్కడున్న వారి కోరికను తన మాటల ద్వారా వేదికపై నుంచి తెలిపారు.

ప్రభువే కుటుంబాలకు ఆదరణగా ఆ కుటుంబీకులు సేవలో మరింత ముందుకెళ్లాలన్నది ఆ ప్రాంతీయుల ఆశ. ఆ వారి ఆశ తీర్చే విధంగా ఆ కుటుంబీకుల కొరకు ప్రార్థన చేయాలన్నది అక్కడ అందరి కోరిక.

# అసహనము

- డా.జాయ్ చెరియన్
'యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్',
రాం నగర్,
(హైద్రాబాద్)



**'ఓర్పు'** అనేది ఆత్మ ఫలములలో ఒకటి. ప్రతి విశ్వాసి 'ఓర్పు' అనే సుగుణము కలిగియుండాలి. దీర్ఘశాంతము, సహనము ఓర్పునకు పర్యాయపదములు. నీవు పరిశుద్ధాత్మతో నింపబడినప్పుడు 'ఓర్పు' అనే ఆత్మఫలమును పొందుతావు. జీవితములోని శ్రమలు ఎదుర్కొనడానికి ఓర్పు కావాలంటే సిలువలో వ్రేలాడుతున్న యేసయ్యను తలంచుకోవాలి. సిలువలో వ్రేలాడుతూ కూడ పాపాత్ములు తనకు వ్యతిరేకముగా చేసిన తిరుగుబాటు అంతటిని ఓర్చుకొనిన ఆయనను తలంచుకోవాలి.

**'మీరు అలసట పడకయు మీ ప్రాణములు విసుకకము ఉండునట్లు, పాపాత్ములు తనకు వ్యతిరేకముగ చేసిన తిరస్కారమంతయు ఓర్చుకొనిన ఆయనను తలంచుకొనుడి.'** - హెబ్రీ 12:3

క్రీ.పూ. దాదాపు 700 సంవత్సరాల క్రితమే యెషయా ప్రవక్త ఆయన సిలువ మరణమును గూర్చి ప్రవచించాడు.

**'మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను యెహోవా మన యందరి దోషమును అతనిమీద మోపెను. అతడు దౌర్జన్యము నొందెను బాధింపబడినను అతడు నోరు తెరవలేదు వధకు తేబడు గొఱ్ఱెపిల్లయు బొచ్చు కత్తిరించువాని యెదుట గొఱ్ఱెయు మౌనముగా నుండునట్లు అతడు నోరు తెరువలేదు. అన్యాయపు తీర్పునొందినవాడై అతడు కొనిపోబడెను.'** – యెషయా 53:6-8

ప్రభువును నిందించారు, హింసించారు, అన్యాయపు తీర్పు తీర్చారు, పిడిగుద్దులు గుద్దారు. ముఖము మీద ఉమ్మివేశారు. ఆకాశమునకు భూమికి మధ్యలో మండుటెండలో సిలువలో వ్రేలాడుతున్నాడు. తలపై ముళ్ల కిరీటము, దేహమంతా రక్తసిక్తమైయుంది. కాళ్లు చేతులలో మేకులు దిగగొట్టారు. సిలువలో చిత్రహింసలు అనుభవిస్తూ కూడ దూషించువారిని బదులు దూషింపలేదు. బాధింపబడినను నోరు తెరువలేదు. యేసు ప్రభువు సిలువలో చూపిన ఆ దీర్ఘశాంతమును నీవు కలిగియుండాలి. శ్రమపడుతూ కూడ తన సమాధానము కోల్పోలేదు. నీ జీవితములో ఇట్టి సహనము కలిగియుండాలి. ఆ ప్రభువునే మాదిరిగా ఉంచుకొని ముందుకు సాగాలి.

**'ఓర్పు గొప్ప ద్రోహకార్యములు జరుగకుండ చేయును.'** – ప్రసంగి 10:4

**'మీరు మీ ఓర్పుచేత మీ ప్రాణములను దక్కించుకొందురు.'** – లూకా 21:19

కుటుంబములో సమస్యలు ఎదురయినప్పుడు వాటిని ఎదుర్కొనే శక్తిలేక శ్రమలు సహించే ఓర్పులేక చాలామంది ఆత్మహత్యలు చేసికుంటారు. ఓర్పు లేనందుకే లోకములో ద్రోహకార్యములు జరుగుతున్నాయి. దుర్మార్గుడైన భర్తను ఓర్చుకొనే శక్తి భార్యకుండదు;

గయ్యాళియైన భార్యను ఓర్చుకొనే శక్తి భర్తకు ఉండదు. కలిసియుండలేక విడిపోతారు. కుటుంబములు విచ్ఛిన్నమవకుండ పాడవకుండ ఉండాలంటే ఓర్పు ఎంతో అవసరము. దైవ భయముతో ప్రార్థనతో ఓర్పుతో నేర్పుతో కుటుంబమును ముందుకు నడిపించాలి. అట్టి కుటుంబములు దేవుని దీవెనలు పొందుతాయి. దేవుని దివ్యమైన సమాధానము ఆయన సన్నిధిని కుటుంబములో ఉంటుంది.

**'నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానావిధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూనాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి.'** – యాకోబు 1:2,3.

శ్రమలు, శోధనలు సహించడము ద్వారా ఓర్పు అనే గొప్ప ఆత్మఫలమును పొందుతావు. కావున మీరు శోధనలలో పడునప్పుడు అది మీ విశ్వాసమును పరీక్షిస్తుందని గ్రహించి అది మహానందమని యెంచుకోవాలని యాకోబు భక్తుడు సెలవిస్తున్నాడు. మీరు సంపూర్ణులు ఏ విషయములో కొదువలేని వారుగా ఉంటునట్లు ఓర్పు తన క్రియను కొనసాగిస్తుంది. యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (యు.పి.ఎఫ్) సంఘము ఆరంభించి 21 సంవత్సరాలు పూర్తి అయిందంటే, సంఘము ఇంతగా అభివృద్ధి పొందిందంటే ఏదో పుట్టగొడుగులా అప్పటికి అప్పుడు పుట్టుకొచ్చింది కాదు. దీని వెనుక ఎంతో ఓర్పు సహనము ఉంది. ఎన్నో నిందలు, అవమానములు, వ్యతిరేకత అనుభవించాను. శారీరకముగా, మానసికముగా వేదనపడ్డాను. శ్రమపడినందుకే ఈ రోజు ఇంత గొప్ప ఆత్మలపంటను చూడగలుగుతున్నాము.

కార్యసాధనకు ఓర్పు ఎంతో అవసరము. కోడిగ్రుడ్డు 21 రోజులు ఓర్చుకుంటే పిల్ల అవుతుంది. ఓర్చుకుంటే ఓరుగల్లు పట్టణము నీదవుతుందని అంటారు. శోధనలు శ్రమలు ఎదురైనప్పుడు భయపడి పారిపోవడము సరి కాదు. మీ ప్రాణము అలసట పడకయు విసుకకయు ఉండునట్లు ప్రభువును తలంచుకోవాలి. ప్రభువు ఆనాడు సిలువలో తన ఓర్పును కోల్పోతే ఈనాడు మనకు రక్షణ ఉండేది కాదు. ఆయన బాధింపబడినను నోరు తెరువలేదు. కొందరు స్త్రీలకు ఓర్పులేక చిన్న చిన్న గొడవలకే కుటుంబము విడచి పుట్టింటికి వెళ్లిపోతారు. కాని అక్కడ నీకు అవమానమే ఎదురవుతుంది. నీ కుటుంబము ఆశీర్వదింపబడాలంటే నిన్ను నీవు తగ్గించుకొని ఓర్పు కలిగియుండాలి. శ్రమలు సహిస్తు విశ్వాసముతో ప్రార్థించినప్పుడు దేవుడు తప్పక నిన్ను కనికరించి నీ కుటుంబమును ఆశీర్వదిస్తాడు. శ్రమలో నీకు తోడైయుండి ఆ శ్రమలో నుండి విడిపిస్తాడు. అందుకే శ్రమలయందు ఆనందించడము నేర్చుకోవాలి.

**'అంతే కాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయునని యెరిగి శ్రమలయందు అతిశయపడుదము.'** – రోమా 5:3,4.

కొందరికి ఓర్పులేక తొందరగా కోపగిస్తారు. కాని పరిశుద్ధ గ్రంథములో **'ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను.'** యాకోబు 1:19 అని ఉంది.

కొందరికి ఎప్పుడు చూసినా హడావుడి తొందరపాటే, వివేచింపక మాట్లాడేస్తారు. మనము విశ్వాసులుగా ప్రతి విషయము ఓపికగా వినాలి. నిదానముగా ఆలోచించి మాట్లాడాలి. నిదానమే ప్రధానము అని పెద్దలంటారు. దహదారులపై కూడ 'నిదానమే ప్రధానము' అనే బోర్డులు కన్పిస్తాయి. మనము మనకు ముందున్న ప్రవక్తలను, వారి శ్రమనుభవమును, వారు చూపిన ఓపికను మాదిరిగా పెట్టుకోవాలి.

**'సహోదరులారా, ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దాని కొరకు కనిపెట్టును గదా. ప్రభువు రాక సమీపించుచున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచుకొనుడి. సహోదరులారా, మీరు తీర్పు పొందకుండు నిమిత్తము ఒకనిమీదనొకడు సణగకుడి; ఇదిగో న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు. నా సహోదరులారా, ప్రభువు నామమున బోధించిన ప్రవక్తలను, శ్రమానుభవమునకును ఓపికకును మాదిరిగా పెట్టుకొనుడి. సహించినవారిని ధన్యులనుకొనుచున్నాము గదా? మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి. ఆయన ఎంతో జాలియు కనికరమును గలవాడని మీరు తెలిసికొనియున్నారు.'** – యాకోబు 5:7-11

వ్యవసాయకుడు విత్తనము వేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తాడు. అలాగుననే విశ్వాసి దేవుని కార్యముల నెరవేర్పుకొరకు, ప్రార్థనకు జవాబు పొందడానికి ఓపికతో కనిపెట్టాలి. యోబు అన్ని శ్రమలనుభవించినా తన సహనమును విశ్వాసమును కోల్పోలేదు. ఎప్పుడూ దేవుని దూషించలేదు. దేవుని గూర్చి యుక్తమైన మాటలు మాట్లాడాడు. దేవుడు యోబును రెండంతలుగా ఆశీర్వదించాడు. కోల్పోయిన ప్రతిది రెండంతలుగా పొందాడు.

శ్రమలు సహించడము ద్వారా లభించే ఆశీర్వాదములలో ఒకటి ఓర్పు. ఒక యౌవనస్థుడు పాస్టర్‌గారి దగ్గరకు వెళ్లి ఓర్పు పొందునట్లు నా కొరకు ప్రార్థించమన్నాడట. అయితే ఆ పాస్టర్‌గారు అతనికి శ్రమలు దయచేయుమని ప్రార్థించాడు. నేను ఓర్పు కొరకు ప్రార్థించమంటే మీరు శ్రమలు కలుగాలని ప్రార్థించారెందుకు? అని ఆ యౌవనస్థుడు అడిగాడు. అప్పుడు పాస్టర్‌గారు – శ్రమలు సహించినప్పుడే ఓర్పును పొందుతావు. అని చెప్పాడు.

**'యెహోవాకొరకు నేను సహనముతో కనిపెట్టుకొంటిని ఆయన నాకు చెవియొగ్గి నా మొఱ్ఱ ఆలకించెను.'** – కీర్తన 40:1

దీర్ఘకాలముగా ఏదైనా అంశము కొరకు ప్రార్థిస్తున్నావా? ప్రార్థనాఫలము కొరకు ఎదురు చూస్తున్నావా? కొన్ని ప్రార్థనలకు వెంటనే జవాబు రాదు. ఆయనను సహనముతో కనిపెట్టాలి. ధైర్యమును విశ్వాసమును విడిచిపెట్టకు; తప్పకుండ ఒకరోజు నా ప్రార్థనకు జవాబు పొందుతాననే ధృఢమైన విశ్వాసం దేవునియందు కలిగుండాలి. నీ ప్రతి ప్రార్థన ఆయన సన్నిధికి చేరుతుంది. ఆలస్యము అలక్ష్యము కాదు.

మలేషియాలో బొంగు (వెదురు) సాగు చేసే రైతులు భూమిని చదును చేసి విత్తనములు చల్లి నీరు కట్టి ఎరువుచేసి పంటకొరకు ఓపికతో ఎదురుచూస్తుంటారు. మొదటి సంవత్సరము ఏ ఫలము కనబడదు. అలాగే రెండవ సంవత్సరము, మూడవ సంవత్సరము, నాల్గవ సంవత్సరము ఎదురుచూస్తూనే ఉంటారు. శ్రమపడుతుంటారు గాని ఫలితము కనబడదు. ఐదవ సంవత్సరములో ఆ బొంగు కర్రలు 90 అడుగుల ఎత్తుకు పెరిగిపోతాయి. నాలుగు సంవత్సరాలు ఓపికతో కనిపెట్టి వారు పడిన ప్రయాసమునకు తగిన ఫలమును 5వ సంవత్సరంలో చూస్తారు. ఓర్పుతో కనిపెట్టి గొప్ప లాభము పొందుతారు.

**'కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి; దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చినవారై, వాగ్దానముపొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది.'** – హెబ్రీ10:34,36

**'నిరీక్షణగలవారై సంతోషించుచు, శ్రమయందు ఓర్పుగలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగియుండుడి.'** – రోమా 12:12

దేవుని చిత్తము నెరవేర్చాలన్నా, దేవుని వాగ్దానములు పొందాలన్నా ఓర్పు ఎంతో అవసరము. ఓర్పుచేతనే వాగ్దాన ఫలము పొందుతావు. అబ్రహాము 25 సంవత్సరాలు కనిపెట్టిన తరువాత వాగ్దాన పుత్రుడైన ఇస్సాకును పొందాడు. అనేకులు ఉత్సాహముగా ప్రభువును వెంబడిస్తారు. శ్రమలు రాగానే వెనుకడుగు వేస్తారు. అట్టివారి వలన దేవుడు సంతోషించడు. ప్రభువునందు మీ ప్రయాసము ఏనాడు వ్యర్థము కాదని యెరిగి ఆసక్తితో ఆత్మయందు తీవ్రత కలిగి ప్రభువును సేవించాలి. శ్రమలయందు ఓర్పుగలవారై ప్రార్థనలో పట్టుదల కలిగియుండాలి. నీ శ్రమకు తగిన ఫలము చూస్తాననే నిశ్చయతతో ముందుకు సాగాలి. ఇతరులకు మేలు చేయాలన్నా, కీడు చేసిన వారిని ప్రేమించాలన్నా సహనం చాలా అవసరము. విసుగక మేలు చేస్తే తగిన కాలమందు పంటకోస్తాము.

ప్రతిభారమును సులువుగా చిక్కులు పెట్టు ప్రతి పాపము విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయైన యేసువైపు చూస్తూ మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తాలని పౌలు భక్తుడంటున్నాడు.

**'ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతి భారమును, సులువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తనయెదుట ఉంచబడిన ఆనందముకొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు.'** – హెబ్రీ 12:1,2

యేసుక్రీస్తు విశ్వాసము, నిరీక్షణ, ఓర్పు, ఆదరణ, ప్రేమ, సమాధానములకు కర్త. కావున ఆయనలో నీకు విస్తారమైన నిరీక్షణ ఉంది. నీవు ఇతరుల మారుమనస్సు, రక్షణ కొరకు ప్రార్థించినప్పుడు నీ నిరీక్షణను కోల్పోవద్దు. ప్రార్థనయందు పట్టుదల కలిగి; నిరీక్షణయందు సంతోషించాలి. విశ్వాసి పరిశుద్ధాత్మ శక్తిచేత నింపబడినప్పుడే ఓర్పు దీర్ఘశాంతము, సంతోషము, ప్రేమ, సమాధానము వంటి ఆత్మఫలములు ఉద్భవిస్తాయి.

**'కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను, సమాధానముతోను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు మీరు పిలువబడిన పిలుపునకు తగినట్టుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొన వలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను.'**

– ఎఫెసీ 4:1-3

విశ్వాస జీవితమును కాపాడుకోవాలన్నా, నీ పిలుపును ఏర్పాటును కాపాడుకోవాలన్నా సంఘము కుటుంబము కట్టబడాలన్నా దేవుని కొరకు ఘనమైన కార్యములు చేయాలన్నా ఓర్పు ఎంతో అవసరము. పరిశుద్ధాత్మద్వారా నీలో ఉద్భవించే ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము అనే ఆత్మ ఫలములు కలిగియుండి ఐక్యతను కాపాడుకుంటూ సాత్వికముతోను సంపూర్ణ వినయముతోను నడుచుకోవాలని మిమ్మును బతిమాలుతున్నాను అని పౌలు భక్తుడు అంటున్నాడు. ఎందుకంటే ఓర్పు, ప్రేమ, ఐక్యత లేకుంటే సంఘమైనా, కుటుంబమైనా చీలిపోతుంది. ఒకరిని ఒకరు ప్రేమిస్తూ సహిస్తూ ముందుకు సాగాలి. దేవుడప్పగించిన బాధ్యతలు నమ్మకముగా నిర్వహించాలి. ఎదురుశక్తులు, పోరాటములు, నిందలు, అవమానములు తప్పక ఉంటాయి గాని ఓర్పుతో సహిస్తూ యేసువైపు చూస్తూ ముందుకు సాగినప్పుడు దేవుడు అన్నిటిలో నీకు అత్యధికమైన విజయం అనుగ్రహిస్తాడు. దేవునికి స్తోత్రం! హల్లెలూయా!!

**ప్రార్థన :** కృప గల దేవా, అవమానము నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి నిన్ను మాదిరిగా పెట్టుకొని మా విశ్వాసయాత్రలో ఓర్పుతో ముందుకు సాగే కృపనివ్వుండి. శ్రమ ఓర్పును కలుగజేస్తుంది. గనుక శ్రమలయందు ఆనందించుట నేర్పించుమని, ఓర్పుతో నీవు మాకిచ్చిన బాధ్యతలు నమ్మకముగా చేయడానికి సహాయము చేయుమని యేసునామములో అడుగుతున్నాము తండ్రీ – ఆమెన్.

## విశాఖ క్రైస్తవ సంఘానికో ప్రత్యేక విజ్ఞప్తి


మన దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రతి ఆదివారం ఆరాధనల్లో రెండు ప్రత్యేకమైన ప్రార్థనా విన్నపములు గుర్తుచేసుకోగలరు


1) మన దేశమంతా దేవుని గూర్చిన జ్ఞానములోనికి రావాలని

2) ప్రభువు ఇచ్చిన ఆజ్ఞ - మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్త ప్రకటించబడాలని

– బిషప్ ఎం.ఎ.పాల్ & రెవ.విన్సెంట్ జెకర్యా

# మంత్ర, తంత్ర, గారడీలకు కేంద్రంగా... వీరున్నారా?


బ్రదర్ పి.ఐజక్, హైద్రాబాద్


బ్రదర్ పాస్టర్ ప్రవీణ్, బెల్లంపల్లి



డా. థామస్, రాజమండ్రి

## వీరు చెప్పేది, చేసేది బైబిలుకు అనుకూలమా వ్యతిరేకమా? ఇందుగల సత్యాసత్యాలేంటి?

'క్రైస్తవనాడు'లో బ్రదర్ వైకెయార్ వాక్యానుసారవివరణ 'అందరి' మేలుకోసం.. ● మోసాలు ఆరికట్టేందుకు ● తద్వారా వాక్యంలో బలపడేందుకు ● ఇతరులచే విమర్శింపబడకుండేట్లు క్రైస్తవజీవితాలుండేందుకు చదవండి! చదివించండి!! వీలున్నంత మందితో పంచుకోండి!!! : **వాక్యాసక్తిపరులు**

రెండు తెలుగు రాష్ట్రాల్లోనున్న అనేకులు 'క్రైస్తవనాడు' దృష్టిలో వీరే ఉన్నారా? ఇంకెవరూ లేరా? లేక 'క్రైస్తవనాడు' పక్షపాతం చూపుతోందా? అంటూ మరికొందరి పేర్లను మాకు తెలుపుతున్నారు. 'క్రైస్తవనాడు'కు ఇటువంటి పక్షపాతం లేదన్నది మా వ్రాతలే నిరూపిస్తాయని పాఠకులకు మరోసారి గుర్తుచేస్తున్నాం. పై లిస్టులో ఇప్పుడు క్రొత్తగా వీరిని చేరుస్తున్నాం. ప్రతీవారి బోధల్లో మంచి, చెడులను బయల్పరుస్తూ లేఖనాల్లోగల దైవోద్దేశాలతో సరిచూస్తూ వివరిస్తాం. అందెట్టి సందేహం లేదు. మేం వ్రాసిందాన్ని మీరు కూడా పరీక్షించగలరు. మరిన్ని వివరాలు పాఠకుల ఆసక్తిని, స్పందననుబట్టి రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో చదువగలరు.


బ్రదర్ శ్యామ్ కిషోర్, హైద్రాబాద్


పి.జె.స్టీఫెన్‌పాల్, విశాఖ.

# షారోన్ ప్రార్థనా సహవాసం వారి
# 19వ వార్షికోత్సవ సంభరం


రెవ. జార్జ్‌బాబు


బిషప్ ఎం.మోహనరావు


రెవ. చీడి జార్జ్

రెవ. జార్జ్‌బాబు విశాఖలో షారోను ప్రార్థనా సహవాసాన్ని నెలకొల్పి 19సం॥లు అయిన సందర్భంలో వార్షికోత్సవాన్ని జరిపారు. ప్రసంగీకులుగా బిషప్ ఎం.మోహనరావు (విశాఖ) విచ్చేశారు. కార్యక్రమంలో పాల్గొని గ్రీటింగ్స్ అందించిన వారిలో రెవ.చీడి జార్జి, రెవ.చిరంజీవి, 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు తదితరులున్నారు.

# సాతాను బోధకులకో అస్త్రం చప్పట్లు!

## ◆ చప్పట్లు కొడితే దేవుని మహిమపర్చినట్లేనా?!

చప్పట్లు కొట్టి దేవుని మహిమపర్చండి..! అనుట ఈ మధ్య ఎక్కువగా చూస్తున్నాం. అలాంటి మహిమనా దేవుడు మననుంచి కోరేది? ఆలోచించాలి. చప్పట్లు కొడితే దేవుని మహిమపర్చినట్లేనా? బైబిల్లో అలా ఎక్కడైనా దేవుడు వ్రాయించారా? వ్రాయలేదంటే దేవుడు మరిచారనా? దేవుడు మతిమరుపువారు కారు. మనమేం చేయాలో.. ఏం చేస్తే దేవుని మహిమపర్చినట్లో దేవుడు వ్రాయించారు. అవి చదివి గ్రహించి, ధ్యానిస్తూ, ఆచరిస్తే చాలు. ఆయన్ని మహిమపరిచినట్లే. అలాంటి వారు మాత్రమే దేవుని మహిమపరిచేవారు. అందరం ఆలాగుననే ఉండాలి. అందుకు భిన్నంగా చెప్పేవారైనా, చేసేవారైనా సాతాను సంబంధీకులే. – బ్రదర్ వైకెయార్.

# డబ్బులిస్తారా? భోజనాలుంటాయా? అయితే..., బైబిలు నేర్చుకుంటాం!

◆ రెవరెండ్లు, డాక్టరేట్లు ఇస్తారా (అవి పనికిమాలిన వైనా పర్లేదు) ◆ పేర్లకు ముందర తగిలించుకుంటారు ◆ సేవకులమంటూ డబ్బాలు కొట్టుకుంటుంటారు. ఒంటరిగా విశ్వాసుల ఇండ్లకు వెళ్తుంటారు. ప్రార్థన(?) చేసి డబ్బు తీసుకుంటుంటారు. ( ప్రార్థన అనంతరం డబ్బులిచ్చేట్లు విశ్వాసుల్ని తయారుచేసేసారు మరి!) వేరే ఎవ్వరి బోధల్ని వినరాదంటూ విశ్వాసుల్ని కట్టడిచేస్తుంటారు.

**ఇదేనా నేటి సేవకులు మరియు బైబిలు నేర్పుతున్నాం మరియు నేర్చుకుంటున్నాం అంటున్న వారి ధోరణి!**

బైబిలు ద్వారా దేవున్నెరుగుటకు వారిస్తున్న విలువింతేనా? దేవునికిమనమెంత విలువిస్తామో.. అంతే మనమూ పొందగలం! ఏమంటారు..? (మాకు వ్రాయండి) **– బ్రదర్ వైకెయార్.**

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# ముత్యాల సరాలు | మత సిద్ధాంతాలు

అన్ని దేశాలలో, అన్ని సమాజాలలో మతపరమైన కొన్ని నియమాలు ఉంటాయి. కొందరు ఆ నియమాలను ఆధారం చేసుకొని మనుష్యుల నడవడికను నియంత్రించాలని ప్రయత్నిస్తారు. తమకు నచ్చనివాడైతే చాలు మత నియమాలు అడ్డుపెట్టుకుని వాడిని నేరస్తుడిగా నిరూపించాలని చూస్తారు. ఫలానా నియమాన్ని పాటించలేదు గనుక వాడు దేవుడికి వ్యతిరేకి అని ప్రచారం చేస్తారు. కొన్ని నియమాలకు అర్థం పర్థంలేని అపార్థాలను పనిగట్టుకుని కల్పిస్తారు కొందరు.

అలాంటిదే ఒకటి యేసుక్రీస్తు జీవించి ఉండగా జరిగింది. శనివారం ఏ పనులూ చేయకూడదు. అని ఒక యూదా మత సిద్ధాంతం వుంది. ఒక శనివారం రోజు యేసు సమాజమంధిరంలో బోధిస్తున్నాడు. అక్కడ కుడిచేయి పడిపోయిన వాడొకడున్నాడు. పరిసయ్యులు, శాస్త్రులు అనే మత ప్రవిష్టులు కూడా అక్కడున్నారు. వాళ్ళు శనివారం రోజున ఆయన ఆ చేయి పడిపోయిన వానిని నయం చేస్తాడేమోనని ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. యేసుకు వాళ్లేమి ఆలోచిస్తున్నారో తెలిసిపోయింది. ఆయన ఆ చేయి పడిపోయిన వానితో లేచి అందరి ముందు నిలుచో అన్నాడు. ఈ చేయి పడిపోయిన వాడు నిలుచున్నాడు. ఆ తదుపరి యేసు సభనుద్దేశించి విశ్రాంతి రోజు ఏమి చెయ్యటం న్యాయమని మిమ్మల్ని అడుగుతున్నాను? ఒకరికి మేలు చేయటమా? లేక కీడు చేయటమా? ప్రాణాన్ని రక్షించుటమా? లేక నాశనం చేయటమా? అని అన్నాడు. యేసు వాళ్లవైపు ఒకసారి చూసి, ఆ చేయి పడిపోయిన వాడితో 'నీ చేయి చాపు' అని అన్నాడు. ఆ చేయి పడిపోయినవాడు యేసు చెప్పినట్లు చేసాడు. అతని చేయి పూర్తిగా నయమైపోయింది. ఇది చూసి మత ప్రవిష్టులకు చాలా కోపం వచ్చింది. శనివారం పనిచేయకూడదన్న నియమాన్ని తుంగలో తొక్కుతున్నాడు గనుక యేసును చంపాలని ఆలోచించడం మొదలుపెట్టారు.

యేసు చేసింది మేలా? కీడా? అని పాఠకులు ఊహించుకోవచ్చు. అలా ఎందరికో ఎన్నో మేళ్లు చేసిన క్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మా దగ్గర క్రొత్త నింబంధన అనే పుస్తకం ఉంది.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

# 'నిమ్రోదు' పిచ్చిలో ఓఫీర్!



'నిమ్రోదు' సాతాను కొడుకు! నిమ్రోదు సగం దేవదూత(ట)!! సగం మనిషి(ట)!!! ఇదీ అపొ.రంజిత్ ఓఫీర్ బోధ. దీనిపై విశ్లేషణ (రాబోవు 'క్రైస్తవనాడు'ల్లో...)

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

**అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్**

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999


డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

**అమృతవర్షిణి**

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999


- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/ పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ(%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

సంప్రదించండి : ఆఫీస్ : ఫ్లాట్ నెం. 401, బొచ్చా స్క్వేర్. 5వ, అంతస్తు, బిర్లా జంక్షన్, మురళీనగర్, విశాఖపట్నం. ఫోన్ : 0891-6002999

విశాఖ విశ్వాసుల సమైక్య

# ఉపవాస ప్రార్థన


బిషప్ ఎం.ఎ.పాల్


బిషప్ ఎం.మోహనరావు

విశాఖలోనున్న క్రైస్తవనాయకులు, కాపర్లు, విశ్వాసులు స్థానిక స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో 'సమైఖ్య ఉపవాస ప్రార్ధన' జరిపారు. బిషప్


పి.యేసుపాదం


పాస్టర్ జోసఫ్ ప్రకాశ్


రెవ.జార్జ్‌బాబు


కె.వెంగళరావు


హాజరైన క్రైస్తవ నాయకులు

ఎం.ఎ.పాల్, డా.పి.జె.స్టీఫెన్‌పాల్, బిషప్ ఎం.మోహనరావు, డా.పి.యేసుపాదం, రెవ.భాస్కరరాజు, రెవ.జార్జిబాబు, రెవ.జోసఫ్‌ప్రకాశ్ తదితరులు పాల్గొని క్రైస్తవుల అభ్యున్నతి కొరకు, ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సేవలో ఆటంకాలు లేకుండేట్లు ఉండాలని ప్రార్ధించారు.




**లోకోక్తి :** అత్తరు దుకాణానికి వేళ్తే - అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని తప్పక ఆఘ్రాణిస్తాం. ఉత్తముల సాహచర్యమూ అంతే.

## విజయవాడ


సందేశమిస్తున్న 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు


పునాది ఎడిటర్
పాస్టర్ వి.సంతోష్ (నెల్లూరు)









# పునాది పత్రిక 11వ, వార్షికోత్సవం

పాస్టర్ వి.సంతోష్ (నెల్లూరు) నడిపిస్తున్న 'పునాది' ఆత్మీయ మాసపత్రిక 11వ, వార్షికోత్సవం గుణదల సోషల్ సర్వీస్ సెంటర్‌లో జరిగింది. సందేశమిచ్చేందుకు 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు ఆహ్వానించబడ్డారు. కార్యక్రమంలో రెవ.జి.ప్రకాశం, రెవ.బి.అనిల్‌దాని, రెవ.ఫా.యం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**ఈ కార్యక్రమంలో పాల్గొన్న మా కుటుంబానికి ఆతిధ్యమిచ్చి సహకరించిన పాస్టర్ వి.సంతోష్‌గార్కి వారి సహచరులకు మా కృతజ్ఞతలు. - ఎడిటర్**

# సండేస్కూల్ పిల్లలకు గిఫ్టులు


రెవ.భాస్కర రాజు, విశాఖ

<u>మధురవాడ, విశాఖ :</u> పాస్టర్ ఎలీషా ఆధ్వర్యంలో నడిపింపబడుతున్న 'కర్మెలు ప్రార్థన మందిరం'లో సండేస్కూల్ పిల్లలకు గిఫ్ట్‌బాక్స్‌లు ఇచ్చారు. స్థానిక పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. భాస్కరరాజు వాక్యమందించారు. స్థానిక కాపర్లు, సంఘ విశ్వాసులు పాల్గొని దేవుని స్తుతించారు.


పాస్టర్.ఎలీషా



డా.పి.జె.స్టీఫెన్‌పాల్ ప్రసంగీకులుగా

# లైఫ్ ఛేంజింగ్ మహోత్సవాలు

<u>**విశాఖపట్నం :**</u> జనవరి 15,16,17 తేదీల్లో పంజాబ్ హోటల్ జంక్షన్ దరి 'శారదా గార్డెన్స్'లో లైఫ్ ఛేంజింగ్ మహోత్సవాలు జరిగాయి. డా.పి.జె.స్టీఫెన్‌పాల్ మరియు సిస్టర్ శైలాపాల్‌లు ప్రసంగించారు.


పి.జె.స్టీఫెన్ పాల్



# ఆరిలోవలో ఆరాధన, చీరలు దుప్పట్లు పంపిణీ


పాస్టర్ విజయరాజు

క్రిస్మస్ సందర్భంగా జరగాల్సిన ఆరాధనను జనవరి 20వ తేదీన పాస్టర్ విజయరాజు జరిపారు. ప్రసంగీకులుగా పాస్టర్ డానియేల్ విచ్చేశారు. కార్యక్రమ అనంతరం పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసారు.




పాస్టర్ డానియేల్


సామ్యూల్‌రాజు



అనకాపల్లి

## క్రీస్తుసంఘం బ్రదర్ ప్రకాశ్‌కు

పాడేరులో సన్మానం!

క్రీస్తుసంఘ సిద్ధాంతాన్ని బోధల్ని బలంగా ముందుకు తీసుకెల్లేందుకు ప్రయత్నించే బ్రదర్ ప్రకాశ్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ప్రీచర్స్ మన్ననలను పొందుతున్నారు. విశాఖ, విజయనగరం జిల్లాలో క్లాసులు నిర్వహిస్తున్నారు.



# బైబిల్ అధ్యయన తరగతులు


బ్రదర్ సునీల్

బ్రదర్ సునీల్ (వరంగల్) బోధకులుగా 'బైబిల్ అధ్యయన తరగతులు' విశాఖ ఆరిలోవ ప్రాంతంలో జరిగాయి. స్థానిక పాస్టర్ మూర్తి జేమ్స్ నిర్వహణలో ఒకరోజు సదస్సు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగాయి.


బ్రదర్ మూర్తి జేమ్స్



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20